www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం 11 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 15 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక



### జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 10:**
జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు,ఐఆదిలాబాద్ రిమ్స్ ఆవరణలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ ఆస్పత్రిని మంగళవారం డైరెక్టర్

# ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్



- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సీఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జూన్10( వెలుతురు):**
తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి






## రంగ రంగ వైభవంగా ఆషాఢ బోనాలు

- ఈ నెల 26 నుండి జూలై 24 వరకు ఆషాఢ మాస బోనాలు,
- బోనాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు మంజూరు,
- హైదరాబాద్ సాంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల ఉత్సవాలు,
- జోగినులకు , శివసత్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలి,
- బోనాల పండుగ గురించి ప్రజలందరికి తెలిసేలా ఆర్టీసీ, మెట్రో, సమాచార శాఖ ద్వారా ప్రచారం ,
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి,
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి,
- కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేయాలి,
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ పొన్నం ప్రభాకర్,,
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ




**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**
ఈనెల 26 నుండి జూలై 24 వరకు నిర్వహించు ఆషాఢ మాస బోనాలను రంగ రంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ పొన్నం ప్రభాకర్,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంసిహెచ్ఆర్డి తుంగభద్ర బ్లాక్ లో ఆషాఢ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని సమీక్షించారు.

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,జూన్10( వెలుతురు):**
తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ– శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా

## పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం

- ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం
- విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

**గజ్వేల్,జూన్10( వెలుతురు):**



కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన



- అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి

**విజయవాడ,జూన్10( వెలుతురు):**
మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా



**హైదరాబాద్,జూన్10( వెలుతురు):**
తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.

## మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

- మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు
- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



## చంద్రబాబు నివాసంలో కిషన్ రెడ్డి లంచ్

- బాబుతో పలు రాజకీయ అంశాలపై చర్చ



## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

- జూబ్లిహిల్స్ ఉప ఎన్నికపై అప్పుడే రాజకీయాలు
- సొంత కులం వారికే టిక్కెట్ వచ్చేలా యత్నాలు



## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

- అనంత జిల్లాలో ఘటనలపై సిఎం చంద్రబాబు సీరియస్
- పోలీస్ అధికారులతో సమీక్ష..కఠిన చర్యలకు ఆదేశం

**అమరావతి,జూన్10( వెలుతురు):**
ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు– చేసుకున్న ఘటనలపై



## రఘువంశీ హత్యకేసు

- సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం సోనమ్ తరలింపు
- ఘటనా స్థలికి తీసుకెళ్లిన మేఘాలయ పోలీసులు



**షిల్లాంగ్,జూన్10( వెలుతురు):**
మధ్యప్రదేశ్ వ్యక్తి రాజా రఘువంశీ హనిమూన్‌లో ఉండగా హత్యకు గురైన ఘటనలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షిల్లాంగ్‌లో హనీమూన్‌లో ఉండగా అతడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యకు కుట్ర పన్నిన మృతుడి భార్య సోనమ్‌ను షిల్లాంగ్

(మొదటి పేజీ తరువాయి..)

## జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం



జైసింగ్ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. రూ: 23 కోట్ల కేంద్రం నిధుల వ్యయంతో ఆస్పత్రిని నిర్మించడం జరిగిందని.. నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. కార్పొరేట్ కు దీటుగా ఆసుపత్రిని నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ ఆస్పత్రి అందించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీ గారికి దానికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో క్రిటికల్ క్లియర్ ఆస్పత్రి ప్రారంభించడానికి కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రులతో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ను ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నాయకులు ఆకుల ప్రవీణ్ కృష్ణ యాదవ్ భరత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

## పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం

**బ్రసెల్స్,జూన్10( వెలుతురు):**

ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్‌స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యపట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశాలకో సంబంధించిన అంశంగా చూడరాదని, ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ సైతం పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్,జూన్10( వెలుతురు):**

గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు. ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మరోవైపు ఇటీవల హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశు సంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## రంగ రంగ వైభవంగా ఆషాడ బోనాలు

ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. ఉత్సవాలు ఈనెల 26 నుండి ప్రారంభమై జూలై 24 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. జూన్ 29న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో ఎదుర్కోలు, 13న రంగం( భవిష్యవాణి) నిర్వహించడం జరుగుతుందని, జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కళ్యాణం, పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం, జూలై 20న సింహ వాహిని మహంకాళి ఆలయం, మీరాలం మండి శ్రీ మహా కాళేశ్వర దేవాలయం, శాలిబండ శ్రీ అక్కన్న మాదన్న ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, కార్వాన్ శ్రీ దర్బార్ మైసమ్మ దేవస్థానం, కార్వాన్ సబ్జి మండి శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో ఆషాడ బోనాలను లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 28 ప్రధాన దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తుందని అందులో దేవాలయాల్లో మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మిగతా 19 దేవాలయాల్లో ఈవోలు, దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఏనుగు అంబారీ ఊరేగింపు జూలై 14న శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో,20 న శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం సబ్జీ మండి, జూలై 21న అక్కన్న మాదన్న దేవస్థానం అంబారీ ఏనుగు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రధాన దేవాలయాల వద్ద రోడ్లకు మరమ్మత్తులు చేపట్టవలసిందిగా, దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా, హైజానిక్ గా ఉండేలా శానిటేషన్ పనులు చేపట్టాలని, దేవాలయాల చుట్టూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. భక్తులకు సురక్షిత మంచినీరు అందించాలని, నీటి ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ప్రధాన ఆలయాల వద్ద నేటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్



బి అధికారులను, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, దేవాలయాల వద్ద భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐసిడిఎస్ సహకారంతో అందించాలని మంత్రులు సూచించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ముందుగా దేవాలయాల్ని సందర్శించి తదుపరి ప్రణాళిక ప్రకారం సిబ్బందితోపాటు ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో దేవాలయాలు ఇతర ప్రాంతాల్లో భారీ కేట్లతోపాటు , వాటర్ ప్రూఫ్ జనరేటర్లు, షామియానాలు అలాగే మ్యాట్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా గత బోనాల్లో కేటాయించిన బస్సుల కంటే అధికంగా ఆర్టీసీ బస్సులను కేటాయించటం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల లలో700 కళాకారులచే సంస్కృతి కార్యక్రమాలు, ప్రదర్శనలు అద్భుతంగా చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నలుబై దేవాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే అమ్మవారి ఊరేగింపులో కళా ప్రదర్శనలు చేపట్టనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆషాడ బోనాలు ఢిల్లీ తో పాటు విజయవాడలో కూడా నిర్వహించనున్నట్లు అలాగే భ్రమరాంబ శ్రీశైలం దేవాలయాలను కూడా బోనాల ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి అధికారుల ఆదేశించారు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు చేపట్టాలని వచ్చే భక్తులు, ప్రజలకు వైద్య సేవలు అందాలని సూచించారు. గోల్కొండ వద్ద 6 క్యాంపులు, సిపిఆర్ ట్రైనింగ్ సెంటర్ ను అలాగే అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని మిగతా 30 దేవాలయాల పరిధిలో మెడికల్ క్యాంపు లతోపాటు అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అలాగే బోనాల ఉత్సవాలు ఉట్టిపడేలా నిర్దేశించిన ప్రాంతాలలో 12 ఎల్ఈడి లను ఏర్పాటు చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. దేవాలయ ప్రాంతాల్లో భక్తుల తొక్కిసలాట జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని దేవాలయ ప్రాంతాల్లో నిరంతరం నిఘా



ఉంచడంతోపాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అలాగే కంట్రోల్ రూమ్ ద్వారా భక్తుల రద్దీని నిరంతరం పరిశీలించాలని, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను పై సత్వరమే స్పందించాలని పోలీస్ అధికారులను మంత్రులు ఆదేశించారు.

పండుగలకు ముందు అన్ని చెక్స్ క్లియర్

దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ , ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండుగలకు ముందే పూర్తి చేయాలని, అధికారులు ఉద్యోగం లాగ కాకుండా సేవ చేస్తున్నామనే దృక్పథంతో పని చేయాలని మంత్రులు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో దేవాలయ నిర్వాహకులతో ఆషాడ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం దేవాలయాల కమిటీలతో మంత్రులు సమావేశం నిర్వహించారు. శాంతి, భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని, అధికారులు ఎక్కడా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో జరిగిన ఈ ఆషాడమాస బోనాల రివ్యూ మీటింగ్‌లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీల చైర్మన్లు, సభ్యులతోనూ సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , డీజీపీ జితేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, సిపి సివి ఆనంద్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, పోలీస్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, అడిషనల్ డీజీ ఎం ఎం భగవత్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి, టీఎస్ఎస్ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి ఎస్ జగన్ వివిధ శాఖల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మోస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఐఒః÷ూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోదీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోదీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. బాధితురాలని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. అలాగే బాధితురాలికి పూర్తి భద్రత కల్పించామని స్పష్టం చేశారు.



మినిస్టర్ క్వార్టర్స్ లో కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజ్ నూతనంగా మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వాకాటి శ్రీహరి ముదిరాజ్ గారిని సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**

## తెలంగాణ దేవాలయాల్లో అర్చకుల సంక్షేమానికి విస్తృత పథకాలు - విశేష పూజలు, సంబరాలు



**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ అర్చక ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన శాఖా మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు రూపొందించిన పలు కీలక పథకాలను మంగళవారం రోజున హైదరాబాద్ లో విడుదల చేశారు. వీటిలో ఉపనయన భత్యం, గృహనిర్మాణ రుణాలు, వివాహాది శు భకార్య భత్యం, గ్రాడ్యుటి, పెన్షన్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ లాంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగులందరూ సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గగారు మరియు మంత్రివర్యులు కొండా సురేఖ గారి పేర్లపై ప్రత్యేక విశేష పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించి, రాష్ట్రానికి సుభిక్షత, శాంతి కలగాలని ప్రార్థించారు. ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా బుక్కా, గులాల్ చల్లుతూ సంబరాలు జరుపుకున్నారు. మంత్రి రూపొందించిన పథకాలు దేవాదాయ శాఖ చరిత్రలో అపూర్వమైనవని, ఇవి అర్చక కుటుంబాల భద్రతకు మార్గదర్శకమని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు, అర్చక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాండూరి కృష్ణమాచార్యులు, సిహెచ్. బద్రీనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ గారు, గ్రేటర్ అధ్యక్షులు బండారి జగపతి సురేష్, రూపుంజయ శర్మ ప్రసాద్, గణేష్ రాము తదితరులు పాల్గొన్నారు. అర్చక సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఆలయ నిర్వహణ మరియు పునరుద్ధరణ కార్యక్రమాల్లో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు

## చంద్రబాబు నివాసంలో కిషన్ రెడ్డి లంచ్

**అమరావతి,జూన్10( వెలుతురు):**

విజయవాడ పర్యటకు వెళ్లిన కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.. టీ-డీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.. చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ లంచ్ మీటింగ్‌లో పలు అంశాలపై చర్చించారు.. ఆ తర్వాత చంద్రబాబు నివాసం నుంచి విజయవాడ బయల్దేరి వెళ్లారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. విజయవాడ వచ్చినందుకు సీఎం చంద్రబాబు లంచ్ కి పిలిచారని తెలిపారు.. కేంద్ర సహాయం, ఏపీకి రావాల్సిన ప్రాజెక్ట్ లపై చర్చించామని వెల్లడించారు.. ఇక, విజయవాడ పర్యటనకు వచ్చినందుకు మర్యాద పూర్వకంగా కలవడానికి సీఎం చంద్రబాబు పిలిచారని తెలిపారు.. మైనింగ్, ఇతర ప్రాజెక్ట్ లపై ఈ లంచ్ సమావేశంలో చర్చించమన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. వాటితో పాటు- తాజా రాజకీయ పరిణామాలు..తెలంగాణ రాజకీయాలపై కొద్దిసేపు చర్చించినట్టు సమాచారం..ఇక, విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. 'మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి ' కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు- ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉండిందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు.

# ఏనుగులగడ్డ ప్రయాణికుల కల సాకారం చేసి మంత్రి సురేఖమ్మ

- **బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల కష్టాలపై స్పందించిన మంత్రి సురేఖ**
- **సమస్యను సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి**
- **సురేఖమ్మ విజ్ఞప్తికి రూ. 50 లక్షలు కేటాయించి... తక్షణమే ఏర్పాట్లు చేయాలని అధికారులకు పొన్నం ఆదేశం**
- **హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు మంత్రి సురేఖకు కృతజ్ఞతలు**



**వరంగల్ వెలుతురు జూన్ 10:**

హనుమకొండ చౌరస్తాకు కూతవేటు దూరంలో ఉన్న ఏనుగులగడ్డ ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడంతో ఎండలో నిలబడి వేచిచూస్తున్న ప్రయాణికుల దీర్ఘకాలిక కలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సాకారం చేశారు. ఏనుగులగడ్డలో ఆర్టీసీ బస్సు షెల్టర్ లేక పోవడంతో అక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లే ప్రయాణికులకు నిలువ నీడ కరువైందని... ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ రోడ్లపైనే వారు బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు కాయల్సి వస్తుందని స్థానికంగా ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాన్ని కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా... ఈ విషయంపై మంత్రి సురేఖమ్మ వెంటనే స్పందించారు. హనుమకొండ బస్టాండ్ నుంచి బయలుదేరే పరకాల, ములుగు, నర్సంపేట, ఖమ్మంతో పాటు వివిధ జిల్లాల వైపుగా ప్రయాణం కొనసాగించే ఆర్టీసీ బస్సులు ఏనుగులగడ్డ బస్టాప్ నుంచి నిత్యం పదుల సంఖ్యలో వెళ్తుంటాయని, గతంలో ఈ ప్రాంతంలో ఒక ఆర్టీసీ బస్సు షెల్టర్ ఉండేదని... కానీ కాలక్రమేణ బస్సు షెల్టర్ కనుమరుగు కావడంతో ఇక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు నిలువ నీడలేకపోవడంతో పాటు కనీసం కూర్చునే వసతి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని... పెద్ద సంఖ్యలో ప్రజలు దుకాణాల ముందు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డు పైనే బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారని... సంబంధిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ విషయాలను సుదర్ఘీంగా వివరిస్తూ ప్రత్యేకంగా లేఖ రాశారు. మంత్రి సురేఖ అభ్యర్ధన లేఖకు ఆయన వెంటనే స్పందించి, ఏనుగులగడ్డ లోతక్షణమే బస్టాండ్ నిర్మించేందుకు కావాల్సిన నిధులు 50 లక్షలు కేటాయించి... తగిన ఏర్పాట్లు చూడాలంటూ ఆయన అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ వ్యాఖ్యానిస్తూ... తమ ప్రాంత ప్రజలు, ప్రయాణికుల సమస్యలపై స్పందించినందుకు తన సహచర మంత్రి పొన్నం ప్రభాకరుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కాగా, తమ దీర్ఘకాలిక సమస్యను పరిష్కారం దిశగా కృషి చేసినందుకు మంత్రి సురేఖకు స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్య పరిష్కారం కావడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# 11 సంవత్సరంల తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు వివరాలు...

1) పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 31.3 లక్షల అర్హులైన రైతులలో 31.2 లక్షల మంది రైతులకు నిధులు బదిలీ చేయబడ్డాయిబీ నిధుల బదిలీ రేటు 2024-25లో 99% గా ఉంది.

2) పీఎం ముద్రా యోజన (2015-2024) కాలంలో 75,96,552 లోన్ ఖాతాలు మంజూరై, రూ.72,006.90 కోట్ల మేర రుణాలు మంజూరయ్యాయి, ఇందులో రూ.70,546.70 కోట్లు విడుదలయ్యాయి.

3) పీఎం జనధన్ యోజన కింద మొత్తం 1.27 కోట్ల లబ్ధిదారుల ఖాతాల్లో ?5,157.25 కోట్ల నిధులు ఉన్నాయి.

4) పీఎం స్వనిధి పథకం కింద 4,26,227 లబ్ధిదారులకు రూ.1,247.58 కోట్లు మంజూరై, రూ.1,226.43 కోట్లు విడుదలయ్యాయి.

5) పీఎం ఆవాస్ యోజన (పట్టణ) కింద 2024 వరకు 3.6 లక్షల ఇళ్లకు మంజూరు లభించగా, 2.4 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభమై, 2.2 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిందిబీ రూ.6,150.73 కోట్ల ఆర్థిక సహాయం మంజూరై, రూ.3,806.96 కోట్లు విడుదలయ్యాయి.

6) పీఎం గ్రామ సడక్ యోజన క్రింద 2024 వరకు 14,331 కి.మీ రోడ్లు మంజూరై 12,800 కి.మీ పూర్తి అయ్యాయిబీ 551 వంతెనలు మంజూరై 383 వంతెనలు పూర్తయ్యాయిబీ దీనిపై ?4,948 కోట్లు వ్యయం జరిగింది.

7) పీఎం జన ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్) కింద ఇప్పటివరకు మొత్తం 82,59,718 ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడ్డాయిబీ గత 30 రోజుల్లో 6,268 కార్డులు విడుదలయ్యాయి.

8) నేషనల్ హైవేస్ కింద 2019 నుండి 2025 వరకు,జాతీయ రహదార్లు మొత్తం 1,488 కిలోమీటర్లు నిర్మించబడినవి, దీనిపై రూ.19,000 కోట్లు వ్యయం జరిగింది.

9) పీఎం ఉజ్వలా యోజన కింద 2025 మార్చి వరకు 11,84,203 గ్యాస్ కనెక్షన్లు విడుదల చేయబడ్డాయి.

10) పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన క్రింద అంత్యోదయ అన్న యోజన ద్వారా 5.67 లక్షల కుటుంబాలు, మొత్తం 1.9 కోట్ల మందికి లబ్ధి చేకూరింది

11) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం 56 లక్షల క్రియాశీల కార్మికులు ఉన్నారుబీ 2020 నుండి 63 లక్షల ఆస్తులు నిర్మించబడ్డాయి, అదే కాలంలో రూ.22,000 కోట్ల ఖర్చు జరిగింది.

12)స్వచ్ఛ భారత్ పథకం క్రింద 6,093 కమ్యూనిటీ శౌచాలయ సముదాయాలు .31,27,637 వ్యక్తిగత గృహ శౌచాలయాలు నిర్మించబడినవిబీ 8,992 గ్రామాలు ODF ప్లస్‌గా ప్రకటించబడ్డాయి, అలాగే స్వచ్ఛ భారత్ అర్బన్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ 8,993 గ్రామాలలో, ద్రవ వ్యర్థాల నిర్వహణ 8,456 గ్రామాలలో అమలులో ఉంది.

మౌలిక సదుపాయాల విజయాలు

1)తొలిసారిగా పసుపు బోర్డును 2023లో తెలంగాణకు కేటాయించింది నరేంద్ర మోదీ సర్కారు.

2)తెలంగాణలోని ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుంది.

3)రైల్వేలు

a)తెలంగాణలో రైల్వే రంగానికి ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా భారీగా పెట్టుబడులు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, సామర్థ్య పెంపు, మరియు సుస్థిర రవాణాకు మొత్తంగా రూ. 80,000 కోట్లను కేటాయించింది.

1) ఇందులో ఇప్పటికే రూ. 42,000 కోట్లు ప్రాజెక్టులపై ఖర్చు చేస్తున్నారు. ు వీటిలో ఎలక్ట్రిఫికేషన్, కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల ఆధునికీకరణ పనులు ఉన్నాయి. ఇప్పటివరకు కొత్తగా 346 కిలోమీటర్ల రైలు మార్గాలు నిర్మితమయ్యాయి.

2) అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బేగంపేట్, వరంగల్, కరీంనగర్ స్టేషన్లను ఇప్పటికే ప్రధాని మోదీ గారు వర్చువల్‌గా ప్రారంభించారు.

3) సికింద్రాబాద్ మరియు చర్లపల్లి రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు రూ.1,000 కోట్లు కేటాయించింది కేంద్ర సర్కారు. అదనంగా, 39 మోడల్ రైల్వే స్టేషన్ల పునఃనిర్మాణానికి రూ. 400 కోట్లు వెచ్చిస్తోంది.

4) సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.720 కోట్లు కేటాయించింది కేంద్రం. ఇదే తరహాలో నాంపల్లి, కాచిగూడ వంటి చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్టేషన్లను కూడా ఆధునికీకరిస్తోంది కేంద్ర సర్కారు.

5) తెలంగాణలో 40 స్టేషన్లను అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేస్తోంది కేంద్రం. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 119 స్టేషన్లను పునఃనిర్మించడానికి ఎంపిక చేశారు.

6) అభివృద్ధికి కేంద్రం ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తోంది ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులు. రాష్ట్ర స్థాయి ఆమోదాల కోసం వేచి ఉండకుండా కేంద్రం ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులను ప్రారంభించింది. ఇది అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యతను సూచిస్తుంది.

b) తెలంగాణలో ఇప్పటికే 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి.

c) తెలంగాణకు రైల్వే తయారీ యూనిట్‌ను మంజూరు చేసింది కేంద్ర సర్కారు. దీనిని రూ.521 కోట్లతో కాజీపేటలో నిర్మించనున్నారు.



d) ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులకు కేంద్రం రూ.1,100 కోట్లు కేటాయించి, మౌలాలి - సనత్ నగర్ మార్గాన్ని ఈ ఏడాది ప్రారంభించింది.

4) రోడ్లు

a) తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ రహదారి ప్రాజెక్టులు:

1) కేంద్రం గత 11 సంవత్సరాల్లో 2,600 కి.మీ కొత్త జాతీయ రహదారులను నిర్మించింది. ఇది 2014 కి ముందు ఉన్న 2,500 కి.మీ పొడవు కంటే రెట్టింపు కంటే ఎక్కువ, దాదాపు ?1.25 లక్షల కోట్లు ఖర్చు చేసింది.

2) తెలంగాణలో మరో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరించాలని కేంద్రం భావిస్తోంది.

3) కొనసాగుతున్న పనులలో ఏమేం ఉన్నాయంటే-

1) ఇండోర్ మరియు హైదరాబాద్ మధ్య 770 కి.మీ.లతో కూడిన గ్రీన్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి మీదుగా వచ్చే ఏడాది ప్రారంభించబడుతుందని అంచనా.

2) కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సూరత్-నాసిక్-అహ్మద్‌నగర్-షోలాపూర్- కర్నూలు-హైదరాబాద్-చెన్నై-కన్యాకుమారి మీదుగా వెళ్లే 1,100 కి.మీ జాతీయ రహదారి తెలంగాణ గుండా వెళ్లనుంది.

3) సూర్యాపేట-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే (221 కి.మీ) రూ. 8,000 కోట్లు

హైదరాబాద్-విశాఖ హైవే (164 కి.మీ) రూ. 6,040 కోట్లు

నాగపూర్-విజయవాడ హైవే (565 కి.మీ) రూ. 16,000 కోట్లు

ఆసిఫాబాద్-మంచిర్యాల, భూపాలపల్లి-హన్మకొండ-వరంగల్-ఖమ్మం కారిడార్ (401 కి.మీ) రూ. 13,300 కోట్లు

నిర్మాణంలో ఉన్న ముఖ్య ప్రాజెక్టుల్లో ఇవీ కొన్ని.

b) దాదాపు 350 కి.మీ పొడవున్న ప్రతిష్టాత్మకమైన రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టును భారత ప్రభుత్వ రూ.20,000 కోట్లతో నిర్మించనుంది.

c) హైదరాబాద్ చుట్టూ రాబోయే 350 కి.మీ పొడవైన ప్రాంతీయ రింగ్ రోడ్డు చుట్టూ ఔటర్ రింగ్ రైల్వే రోడ్ (ఓ ఆర్ ఆర్) ను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దాదాపు రూ.26,000 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేసిన ఈ ప్రాజెక్టుకు తుది స్థాన సర్వే కోసం రైల్వే మంత్రిత్వ శాఖ రూ.13.95 కోట్లు మంజూరు చేసింది.

5) ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలు, వైద్య విద్య మరియు పరిశోధన సౌకర్యాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను స్థాపించింది.

6) కేంద్ర ప్రభుత్వం ?6,338 కోట్ల వ్యయంతో రామగుండం ఎరువుల కార్పొరేషన్ లిమిటెడ్‌ను పునరుద్ధరించింది.

7) సుమారు రూ.2,170 కోట్ల అంచనా వ్యయంతో 'హసన్-చర్లపల్లి ఎల్పిజి పైప్‌లైన్ ప్రాజెక్ట్' నిర్మించింది. కర్ణాటకలోని హసన్‌ను చర్లపల్లి (హైదరాబాద్ శివారు ప్రాంతం)తో కలిపే ఈ ఎల్పిజి పైప్‌లైన్, ఈ ప్రాంతంలో ఎల్పిజి రవాణా మరియు పంపిణీకి సురక్షితమైన, ఖర్చు-సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైన మార్గాలను ఇది అందిస్తుంది. అదనంగా, కృష్ణపట్నం నుండి హైదరాబాద్ (మల్కాపూర్) వరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) యొక్క బహుళ-ఉత్పత్తి పెట్రోలియం పైప్‌లైన్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.1,940 కోట్లు.

8) 2015 నుండి అమృత్ మిషన్ కింద తెలంగాణలో రూ.810 కోట్ల వ్యయంతో మురుగునీటి పారుదల మరియు సెప్టేజ్ నిర్వహణ, వరద నీటి పారుదల, హరిత ప్రాంతాలు మరియు ఉద్యానవనాలు, నాన్-మోటరైజ్డ్ పట్టణ రవాణా వంటి మొత్తం 41 ప్రాజెక్టులు పూర్తయ్యాయి.

9) ప్రసాద్ పథకం కింద అలంపూర్ జోగులాంబ దేవి ఆలయం, భద్రాచలం రామాలయం, రామప్ప రుద్రేశ్వరాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది కేంద్ర సర్కారు.

10) హృదయ్ పథకం కింద ఎంపిక చేసిన నగరాల్లో ఒకటైన వరంగల్‌కు రూ.70 లక్షలు కేటాయించింది కేంద్రం. మన్యంకొండ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, నిజామాబాద్ డిచ్‌పల్లి రామాలయం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, సిద్దిపేట రామలింగేశ్వర ఆలయం, హైదరాబాద్ ఎల్లమ్మ ఆలయం మరియు రంగారెడ్డి మైసిగండి మైసమ్మ ఆలయం వంటి కొన్ని చిన్న ప్రాజెక్టులను కూడా అభివృద్ధి చేసింది.

11) తెలంగాణకు మూడు ప్రధాన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లు మంజూరు అయ్యాయి:

మిల్లెట్ల గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, హైదరాబాద్:
ఇది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ద్వారా నడిపించబడుతుంది.

కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, సికింద్రాబాద్:
దేశీయ రైల్వే భద్రతా సాంకేతికతను అభివృద్ధి చేయడం కోసం రూ.274 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబడుతోంది.

నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్:
దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ స్కిల్ సెంటర్లలో భాగంగా రూ.60,000 కోట్లతో అభివృద్ధి చేయబడుతోంది. నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లను అప్‌గ్రేడ్ చేయడం మరియు భారతదేశం అంతటా ఐదు నైపుణ్య-కేంద్రీకృత జాతీయ కేంద్రాలను స్థాపించడమే దీని లక్ష్యం.



డాక్టర్. కాసం వెంకటేశ్వర్లు యాదవ్

వెలుతురు ఎడిటోరియల్
https://epaper.velthuru.com

# సంపాదకీయం..

## అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్ధతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు..అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.

# కేసీఆర్‌పాలనలో అప్పుల రాశులు..."6 గ్యారెంటీలు", వాగ్దానాల కాంగ్రెస్ ప్రజా పాలనకు నిజమెక్కడ?

అనేక సంవత్సరాల బానిస సంకెళ్లను తెంచుకున్న తెలంగాణలో, ఎన్నో త్యాగాలతో కూడిన మలిదశ ఉద్యమం జరిగింది. ఆ ఉద్యమంలో మరణించిన యువకులు, జీవితాలను త్యాగం చేసిన కుటుంబాల ఆశయం ఒక్కటే – ప్రజల పాలన, తమ భూమిపై తమకు అధికారం, మంచి జీవన ప్రమాణాలు, అభివృద్ధి, న్యాయం. ఈ ఆశయాలే బంగారు తెలంగాణగా రూపుదిద్దుకోవాలని ప్రజలు కలలు కన్నారు. కానీ కేసీఆర్ నేతృత్వంలో 10 సంవత్సరాల పాలన తర్వాత వెలుగు చూసిన తెలంగాణ ప్రజలకు ఇది ఆశాభంగానికి దారితీసింది. స్వయం పాలన అనే ఆశయాన్ని కేవలం ఒక కుటుంబ పాలనగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు చివరికి తిరస్కార తీర్పునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 'బంగారు తెలంగాణ' అనే నినాదం ఎంతటి ప్రజలలో నమ్మకాన్ని కలిగించిందో, ఇప్పుడు అదే నినాదం ప్రజలను ఎంతగా అవమానానికి గురి చేసిందో చూడాలి. కొత్త రాష్ట్రానికి అధిక నాయకత్వ అనుభవం ఉన్న కేసీఆర్ ముఖ్యమంత్రిగా నియమితుడయ్యారు. మొదట్లో కొన్ని పథకాలతో ప్రజలు ఆశాజనకంగా ఎదురుచూశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, హరితహారం వంటి భారీ ప్రాజెక్టులు ప్రకటించబడ్డాయి. అయితే, ఈ పథకాల వెనుక ఉన్న అసలైన ఆర్థిక భారం, అవినీతి మళ్లీ ప్రజలనే దోచే పరిస్థితిని సృష్టించింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై పెనుభారం తెచ్చిన అంశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ఉదాహరణగా నిలిచింది. మొదట్లో రూ. 38 వేల కోట్లతో మొదలైన ఈ ప్రాజెక్టు ఖర్చు చివరికి సుమారు రూ. 1.20 లక్షల కోట్లను దాటి పోయింది. ఈ ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాల మాఫీ, నదుల ప్రవాహాలపై ప్రభావం, మెయిన్ పంప్ మోటర్ల సమస్యలు, టెండర్లు ఎవరికిచ్చారన్న దానిపై నెలకొన్న అనుమానాలు ఈ ప్రాజెక్టును రాజకీయ లాభాలకోసం వాడుకున్నారనే విమర్శలకు దారితీశాయి. అలాగే, మిషన్ భగీరథ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినా, ఇప్పటికీ చాలాచోట్ల తాగునీరు అందని పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా పటిష్టంగా లేదు. మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పునరుద్ధరణ జరిగినా, వాస్తవానికి అవి వర్షాభావం వచ్చినప్పుడు ఎక్కడు పనికిరాలేదని ప్రజలే చెబుతున్నారు.తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్రంపై ఉన్న అప్పు రూ. 69 వేల కోట్లు. కానీ 2023 చివరికల్లా అది రూ. 5 లక్షల కోట్లకు చేరింది. ప్రభుత్వ సంస్థల అప్పులు, హక్కుల విషయంలో ఆర్టీఐ ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం, ఊరి నాలాల నిర్వహణ, పల్లె ప్రగతి వంటి పథకాలకు ఖర్చు పెట్టామనడంతో పాటు, ఆ ఖర్చులన్నీ క్రెడిట్ కార్డులా రాష్ట్రం భుజాన మోపారు. ఈ కారణంగా ఉద్యోగుల వేతనాలు ఆలస్యం కావడం, పెన్షన్లు ఆపేయడం మొదలైన సమస్యలు తలెత్తాయి. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన నాయకులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, అందరూ సమష్టిగా చేసిన పోరాటం తర్వాత ఏర్పడిన రాష్ట్ర పాలన ఒక్క కుటుంబానికే పరిమితమైంది. కేసీఆర్ కుటుంబ సభ్యులు – ఆయన కుమార్తె, కుమారుడు, మేనల్లుడు – ప్రభుత్వ నిర్ణయాల్లో కీలక పాత్రలు పోషించారు. కేటీఆర్‌ను సూపర్ సిఎంగా ప్రజలు గుర్తించగలిగేంతగా అతనికి అధికార విస్తరణ ఇచ్చారు. కవిత ఎమ్మెల్సీగా ఎన్నికై, MLCగా ఉండగానే కేంద్ర రాజకీయాల్లోనూ జోక్యం చేసుకునే ప్రయత్నం చేశారు.ప్రభుత్వ స్థాయి నిర్ణయాల్లో, మంత్రి మండలిలో ఇతరులను అంతగా భాగస్వాములుగా మార్చకుండా, కుటుంబ పాలన పెరిగిన కొద్దీ ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. అది 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తేటతెల్లమైంది.తెలంగాణ ప్రజలకు గృహ నిర్మాణాలు, విద్య, వైద్య సేవలు, ఉద్యోగ అవకాశాలు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. దళిత బంధు పేరుతో కొన్ని వేల మందికి ఒక్కసారిగా రిజిస్ట్రేషన్ చేయించి, వాస్తవంలో మాత్రం చాలా మందికి ప్రాక్టికల్ లబ్ధి కలగలేదు. నిరుద్యోగులకు ఆశలకోసం నిరీక్షణ తప్ప ప్రభుత్వంఉద్యోగాల భరోసా ఇవ్వలేకపోయారు.ఉద్యోగ గ్యారెంటీ లేని %ఋూరాజ% పరీక్షలు రద్దు కావడం, లీకేజీలతో నమ్మకాన్ని పోగొట్టిన పరిస్థితి యువతలో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. దీన్ని ఎత్తిపోసిన పార్టీలతో పోలిస్తే BRS పార్టీ మౌనమే వహించింది. తెలంగాణలో బహుళవర్గాల ప్రజలు ఉండగా, వారిని రాజకీయంగా ప్రతినిధిత్వం ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. దళితులకోసం దళిత బంధు, బీసీలకోసం, బీసీ బంధు, కేటాయింపులలో సమ వాటా ఇవ్వలేదు, పాలనా వ్యవస్థలో వారికి సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదు.ప్రభుత్వ శాఖలలో నియామకాల్లో, మంత్రివర్గంలో, పెద్ద పదవుల్లో ప్రధానంగా రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, వెలమా వర్గాలకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల సామాజిక న్యాయంపై ప్రజల్లో గంభీరమైన సందేహాలు ఏర్పడ్డాయి.2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పు చాలా స్పష్టంగా ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర వెనుకడుగు పడింది. కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ఇది ప్రధాన కారణమైంది. ఇది కేవలం పార్టీ మార్పే కాదు, పాలన పట్ల ప్రజల నిరాశకు ప్రతిఫలంగా చూడాలి. కేసీఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా జరిగిన ఈ తీర్పు, ప్రజలు ఇక స్వేచ్ఛ, బాధ్యతతో కూడిన పాలన కోరుకుంటున్నారన్న సంకేతం.

6 గ్యారెంటీలు"– కాంగ్రెస్ ప్రజా పాలనకు నిజమెక్కడ? తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించింది. ప్రజలకు నూతన ఆశలు కలిగిస్తూ "6 గ్యారెంటీలు" అనే హామీలతో ఓట్ల యుద్ధంలో దూసుకెళ్లింది. ఎన్నికల ప్రచారంలో ప్రతి చోటా ఈ గ్యారెంటీలే ప్రధానం. మహిళల నుంచి రైతుల వరకూ, నిరుద్యోగ యువత నుంచి వృద్ధుల వరకు అందరికీ ఏదో ఒక హామీ ఇవ్వడంలో కాంగ్రెస్ అధిక శ్రద్ధ చూపింది. కానీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆ హామీల అమలే ప్రధాన ప్రశ్నగా మారింది.దమహిళలకు రూ. 2,500 ప్రతినెల ఆర్థిక సహాయం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ఏ హామీని అమలు చేయలేదు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు మాత్రమే అమలవుతోంది. రూ. 2,500 ఆర్థిక సహాయం కోసం మహిళలు ఎదురు చూస్తున్నారు. ప్రతి నిరుద్యోగ యువకుడికి రూ. 4,000 నెలకు భృతి, ఉద్యోగ నోటిఫికేషన్ల హామీలు ఇచ్చారు. కానీ ఎన్నికల తరువాత "డేటా సేకరణ", "అర్హుల గుర్తింపు" వంటి కారణాలు చెబుతూ అమలును ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికీ ఈ హామీ అమలు దిశగా ఏదైనా స్పష్టత కనిపించదు.ఇంటి విద్యుత్ వినియోగానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ ప్రక్రియలో అర్హుల ఎంపిక, మీటర్ల సమీకరణ, విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితి వంటి అంశాల వల్ల ఇది పూర్తిగా అమలవుతున్నట్లు కనిపించడం లేదు, ప్రజల ప్రజల దగ్గర మాత్రం బిల్లు వసూలు చేస్తూనే ఉన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పునరుద్ధరణ పేరుతో 10 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామన్నారు. కానీ హాస్పిటల్స్ సరైన సేవలు అందించడం లేదన్న ఫిర్యాదులు, కార్డు చెల్లని సమస్యలు ప్రజలకు ఎదురవుతున్నాయి. ఇళ్లు లేని పేదలకోసం లక్షల ఇళ్లు కట్టిస్తామన్నారు. కానీ ఇప్పటివరకు దానికి సంబంధించిన పథక రూపకల్పన, బడ్జెట్ కేటాయింపులే జరగలేదు. ఎన్నికల హామీగా చెబితే చాలదు, దాన్ని కార్యరూపం దాల్చాలంటే సమర్థవంతమైన యాక్షన్ కావాలి. రైతులకు రూ.15,000, కౌలుదారులకు రూ.12,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000 ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. కానీ బడ్జెట్‌లో పెద్దగా కేటాయింపులు లేకపోవడం, అమలు కోసం కావాల్సిన మెకానిజం లేని పరిస్థితి వల్ల ఇది ఇంకా ప్రారంభం కాకపోయింది.ప్రజల నమ్మకాన్ని ఓట్లుగా మార్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీ దిట్ట. కానీ పాలనలోకి వచ్చాక అదే ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో ఉంది. గ్యారంటీల పేరుతో గొప్ప ప్రచారం చేయడమే కాకుండా, వాటిని నాటకీయంగా ప్రజల మధ్య ప్రవేశపెట్టడం జరిగింది. కానీ ఇప్పుడు ప్రభుత్వం చేతులెత్తేస్తోంది.ప్రజలకు హామీలు ఇవ్వడమే కాదు... వాటిని అమలు చేయడం ద్వారా నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కూడా అవసరం. ఇప్పుడు గ్యారంటీల పేరు వినగానే ప్రజల నోట "వేధన" అనే మాట వస్తోంది. ఎన్నికల హామీలు మాటలకే పరిమితమైతే, పాలనపై ఉన్న విశ్వాసం మసకబారుతుంది. కాంగ్రెస్ పార్టీ నిజంగా ప్రజా పాలనలో నిబద్ధత చూపాలంటే హామీల అమలులో స్పష్టమైన టైమ్‌లైన్ ఇవ్వాలి. లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఈ గ్యారంటీలు... గ్యారెంటీగా కాంగ్రెస్‌కు ఓటమి తీసుకొస్తాయి అనేది గుర్తు ఏ రగాలి



మన్నారం నాగరాజు

# విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం

- ఏటేటా పెరుగుతున్న సమస్యలు
- కార్పోరేట్ స్కూళ్లకు మేలుచేసే చర్యలు

**హైదరాబాద్,జూన్10( వెలుతురు):**

పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఏటేటా బంద్‌లు,ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని, ఎంఈవో పోస్టులను భర్తీ చేయడం విస్మరించిందని అంటున్నారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయాలని, అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాఠశాలల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల నిర్వాహణ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాసే రీతిలో వ్యవహరిస్తున్నదని మండిపడుతున్నాయి. ప్రభుత్వమే విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేస్తున్నదని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ జరగడం లేదన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ జరగలేద న్నారు. ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు





పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. వసతుల లేమి సౌకర్యాల కరువుతో విద్యార్థులు సతమతమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యా రన్నారు. ఉపాధ్యాయుల కొరత నేటికి తీరలేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యపు ధోరణి విడనాడి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగుదలకు తక్షణమే చర్యలు చేపట్టనున్నారు. లేని పక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. మరోవైపు పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నాయి. 12న పాఠశాలలు తెరచుకోనున్నాయి. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల తెరుఉకున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఓ వైపు ప్రభుత్వం చెబుతోంది. మరో వైపు సర్కారు బడుల్లో సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదు. పాఠశాలలు తెరిచి మూడు వారాలు దాటినా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందడంలేదు. ఏటా ఇదే తంతు కొనసాగు తోంది. దీంతో బోధనకు ఆటంకం కలుగుతోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్య పుస్త కాలను సమ కూర్చేవారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాక హెచ్‌ఎంలు వాటిని తీసుకువెళ్లి విద్యార్థులకు అందించేవారు. కాగా ప్రస్తుతం పుస్తకాలు సగం వరకే రావడంతో వచ్చిన వాటిని అయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. ఇవి కాక టాయ్‌లెట్‌లు మంచినీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణాల వంటి సమస్యలు ఉండనే ఉన్నాయి. వీటిని గ్రామాల వారీగా గుర్తించ పరిష్కరించాల్సి ఉంది. అప్పుడే పాఠశాలలు బలోపేతం అవుతాయ.

## వరిరైతుకు కలసిరాని కాలం

### అకాల వర్షాలకు తోడు..సర్కార్ నిర్లక్ష్యం

**గుంటూరు,జూన్10( వెలుతురు):**

వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌బీకేలో ధాన్యం కోనుగోళ్లకు ఏర్పాట్లు చేసినా శాంపిల్స్ స్థాయిలోనే ఉన్నాయి.నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. అయితే 17 శాతం లోపే తేమ ఉండాలని మార్కెటంగ్ శాఖ షరతులు విధిస్తున్నది. దీనికి తోడు ట్రాన్స్‌ఫోర్టు ఖర్చులు, కాటా కూలి కలిపితే బస్తాకు



వందకుపైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కోనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోతున్నారు. ఆర్‌బీకేలలో ఇంకా పూర్తి స్థాయిలో కోనుగోలు చేయడంలేదు. ధాన్యం ఆరబెట్టి తీసుకెళ్లడం సాధ్యం కాదని అంటున్నారు.

## తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడిగా బండి రమేష్ నియామకం..


శుభాకాంక్షలు తెలిపిన యువ నేత గాదె శివ చౌదరి...



**కూకట్ పల్లి జూన్ 10 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ గా వ్యవహరిస్తూ పార్టీ పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన బండి రమేష్ కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ఉపాధ్యక్షుడు పదవి లభించడం పట్ల కూకట్ పల్లి కాంగ్రెస్ యువనేత గాదె శివ చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ బండి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఓ ప్రకటనలో శివ చౌదరి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగిన బండి రమేష్ కు ఈ పదవి రావడం నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. గత కొంతకాలంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో స్తబ్దంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి బండి రమేష్ నాయకత్వంలో మళ్లీ ప్రాణం పోసి, పూర్వ వైభవాన్ని తెచ్చారని అభినందించారు. ప్రజల సమస్యలను పాదయాత్రల ద్వారా గుర్తించి వాటిని పరిష్కరించడంలో బండి రమేష్ ముందున్నారని అందుకే ప్రజల మన్ననలు ఆయనకి అభినందనలుగా మారాయని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగానే పీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి వచ్చిందన్నారు. ఈ పదవితో మరింత గా నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధికి , పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బండి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపిన పిడికిటి గోపాల్ చౌదరి...

**కూకట్ పల్లి జూన్ 10 వెలుతురు:**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కూకట్ పల్లి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నూతన గోశాల ప్రారంభం...



**కూకట్ పల్లి జూన్ 10 వెలుతురు:**
కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నిర్మించిన నూతన గోశాలను మంగళవారం గోపూజ, గోవుల అర్చన వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి రాజేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, "గోవు మన సంప్రదాయానికి, ఆధ్యాత్మికతకు, వ్యవసాయానికి ప్రాణాధారం అని ఇటువంటి గోశాలలు సమాజానికి పెద్ద వరంగా నిలుస్తాయని అన్నారు. పౌరులందరూ గోవును సంరక్షించే దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "గోశాలలు మన పాఠశాలలవలె, మానవతా విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయి అన్నారు. గోవు సంరక్షణ మన ధర్మం, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో కూడా జరుగాలి" అని ఆకాంక్షించారు. గోశాల నిర్వాహకులను రాజేశ్వరరావు అభినందించి గోవులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వాటిని సంరక్షించాలని సూచించారు.

## బండి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, సునీల్ యాదవ్..

**కూకట్ పల్లి జూన్ 10 వెలుతురు:**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల శేఖర్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్ ఖాన్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాహుల్ తదితరలు పాల్గొన్నారు.



# నిధులు మంజూరైన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి...

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**కూకట్ పల్లి జూన్ 10 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మాట అటు ఉంచితే నిధులు మంజూరైనా పెండింగ్ పనులు కూడా పూర్తి చేయటం లేదని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి బాలానగర్ డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై పరిశీలన చేశారు. ముందుగా దిల్ ఖుష్ నగర్ లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో ప్రధానంగా విద్యుత్ హైటెన్షన్ లైన్లు, డ్రైనేజ్ వ్యవస్థ పై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యను వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు సూచనలు చేశారు. అనంతరం బాలనగర్ వార్డ్ కార్యాలయంలో నిర్వహించిన అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజు కాలనీలో రోడ్డు సమస్య, ఇతర కాలనీలో డ్రైనేజ్, విద్యుత్తు, స్ట్రీట్ లైట్ వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకు రాగా ఆయా సంబంధించిన విభాగ అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే చాలామంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అయోమయంలో ఉన్నారని వారికి ప్రభుత్వం నుంచి తగిన వివరణ ఇవ్వాలని అధికారులకు తెలిపారు. గత పది ఏళ్ల కాలంలో బాలానగర్ ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామని ఫ్లైఓవర్లు, రోడ్లు మంచినీటి పైపులైన్లు ఇలా అన్ని రకాల మౌలిక సదుపాయాలతో డివిజన్ ను తీర్చిదిద్దామని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మాట అటు ఉంచితే నిధులు మంజూరైన పెండింగ్ పనులు కూడా పూర్తి చేయడం లేదని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రజలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్ వ్యవస్థలను మెరుగ్గా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షుడిగా బండి రమేష్..

### శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి...



**కూకట్ పల్లి జూన్ 10 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మంగళవారం బండి రమేష్ ను స్వయంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ బండి రమేష్ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ, అత్యల్ప సమయంలోనే నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడం, ప్రజల పట్ల తక్కువ సమయంలోనే గొప్ప విశ్వాసాన్ని ఏర్పరచడం, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించి, తెలంగాణ పిసిసి అధిష్టానం ఆయనను వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం ఎంతో అభినందనీయం అన్నారు. ప్రతి రోజూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమే కాదు, గతంలో నియోజకవర్గంలో పోటీ చేసిన ఇతర నాయకులు ఓటమి అనంతరం స్థానికంగా నిలదొక్కుకోలేకపోయారన్నారు. కానీ ఇక్కడ సమస్యలపై తిరుగుబాటు చేయడమే కాకుండా, ప్రజల నమ్మకాన్ని నిలుపు కోవడంలో అయన చేసిన కృషి, ప్రజలపై చూపిన ప్రేమ, పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎప్పటికప్పుడు దారి చూపారన్నారు. నియోజకవర్గంలో బండి రమేష్ స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై చేస్తున్న కృషి తో ప్రతిపక్షాలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాయని అన్నారు. ఇలాంటి సమయంలో, బండి రమేష్ మరింత ఉన్నతమైన పదవులను పొందాలని, ఆయన నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు పేర్కొన్నారు. తన నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయాలని, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు, గొప్ప విజయాలు బండి రమేష్ కి అందాలని ఆశిస్తూ, ఆయనతో కలిసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, మేకల మైకెల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, మార్కెట్ కమిటీ సభ్యులు ఫణీంద్ర కుమార్, మాజీ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు



**చేవెళ్ళ వెలుతురు జూన్ 10**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాబాద్ మండల మన్ మర్రి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు అని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి ఏటా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిక్కిల్లు, బిస్కెట్లు తదితర శక్తినిచ్చే తినుబండారాలను అందించడం జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని, ఈ సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డిజిటల్ విద్యా బోధన తరగతులను నడపడం జరుగుతుందని, ఎలాంటి రుసుములు చెల్లించకుండా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మంచి స్వేచ్ఛయుత వాతావరణంలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడానికి మంచి అనుభవంగల, నిష్ణితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నారని తెలిపి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ వెంకటేష్, రమేష్, జంగయ్య, శామలమ్మ పాల్గొన్నారు.

## సంగీత నృత్య నిరాజనం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ...



**వెలుతురు,హైదరాబాద్ 10జూన్ :**
నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 21న రవీంద్ర భార తిలో నిర్వహించనున్న బాసర సరస్వతి అమ్మవారికి సంగీత నృత్య నిరాజనం 2025 కార్యక్రమం, వివిధ రంగాల ప్రముఖులకు అవార్డుల ప్రధానోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్ర మానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మంగళ వారం ఆయన నివాసంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు వీరేష్ యాద వ్ ఆర్ కృష్ణయ్యను శాలువతో సన్మానించి, అభినందనలు తెలిపారు.

# పోలీసులకు పిర్యాదు ఇచ్చానా మళ్లీ అంతర్జాతీయ మరకత ఆలయ ప్రచార చైర్మెన్ గా తప్పుడు ప్రచారం

దయాకర్ రాజు పై ఎండోన్మెంట్ కు పిర్యాదు

అధిక టికెట్లు వసూల్లు.. భక్తులకు భారం... మానసిక ఆవేదన

ఒక్కప్పుడు ఉచిత సేవలు... ఆలయ ఆదాయం, భక్తుల కానుకలకు ఆడిట్ చేయాలని రూల్

వెంటనే సమగ్ర విచారణ చేయాలి... హిందూ ధర్మాన్ని రక్షించాలి

మరకత శివలింగ నామకరణ భక్తుడు, ఆలయ పునః నిర్మాణ శ్రీకారకుడు, ధర్మకర్తగా కోటి దీపోత్సవం అవార్డు గ్రహీత, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.రేష్ కుమార్ సాక్షాలతో పిర్యాదు

**శంకర్ పల్లి వెలుతురు జూన్ 10**
పోలీసులకు పిర్యాదు చేసిన మళ్ళీ అంతర్జాతీయ మరకత శివలింగ ప్రచార కమిటి చైర్మన్ గా దయాకర్ రాజు పత్రికలకు ప్రకటన ఇస్తూ హిందూ ధర్మం ముసుగులో వీఐపీలకు గాలం వేస్తూ సమాజానికి తప్పుడు సమాచారం ఇచ్చి మోసం చేస్తున్న దయాకర్ రాజు పై మరియు గుడి ఆదాయ వివరాలను ప్రజలకు, భక్తులకు తెలిపి విచారణ చేసి, ఎండోన్మెంట్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మరకత శివలింగ నామకరణ భక్తుడు, ఆలయ పునః నిర్మాణ శ్రీకారకుడు, ధర్మకర్తగా కోటి దీపోత్సవం అవార్డు గ్రహీత, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.రేష్ కుమార్ డిమాండ్ చేశారు.
మంగళావారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారి కార్యాలయంలో శంకర్ పల్లి మండలం, చందిప్ప గ్రామంలోని మరకత శివాలయంలో జరుగుడుతున్న టికెట్ల లావాదేవీలపై సాక్షాలతో పిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా నరేష్ కుమార్ విలేకరులతో మట్లాడుతూ నేను ధర్మకర్తగా ఉన్నప్పుడు అభిషేకాలకు, అర్చనలకు, పూజలకు తదితర కార్యక్రమాలకు ఎలాంటి డబ్బులు భక్తుల నుండి వసూలు చేయలేదు. పైగా అలా వచ్చిన భక్తులకు మా పాల దుకాణం నుండి పాలు, పేరుగు, తేనెలను ఉచితంగా అందించాను. అంతే కాకుండా అత్యవసర సమయాలలో వచ్చిన సుదూర ప్రాంత భక్తులకు మా స్వగృహంలోనే టీలు, టిఫిన్లు, భోజన వసతులను కూడా ఏర్పాటు చేసాను. ఊరు మాదని బంగ్ల గడ్డ భక్తుల పై సంక్రాంతి నాడు దౌర్జన్యం చేయడంతో నామనుసు పాడై పిర్యాదు చేసి గుడికి దూరం అయ్యాను.
దేవున్ని పూజించుకోవడానికి ధనం అడ్డు రావద్దు అన్న ఒక మంచి సంకల్పంతో మన హిందూ ఇతిహాసలలో మహర్షులు తెలిపి ఫలం, పుష్పం, తోయం సమర్పయామి అన్న నానుడిని నమ్మి ఈ గుడికి వచ్చే భక్తుల వద్ద ఏ విధమైన రుసుమును వసూలు చేయలేదు. కాని ప్రస్తతం గుడి అభివృద్ధి పేరిట ఒక సామాన్య కుటుంబం ఈ గుడికి రావలంటేనే భయపడేలా వసూల్లకు పాల్పడడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. పేద భక్తుల దృష్టా ఈ గుడిలో టికెట్లు పెట్టరాదని ఒక వేల అభివృద్ది పేరిట పెడితే కూడా వారికి భారం అయ్యేల పెట్టకూడదని, ఎందుకంటే హుండీ ద్వారా వచ్చే ఆదాయమే సరిపోతుంది. గత 5 సంవత్సరాల నుండి దాతల ద్వారా వచ్చిన విరాళాలను, భక్తుల కానుకలను, ఎండోన్మెంట్ రూల ప్రకారం గుడి వద్ద బోర్డుపెట్టి రికార్డు లో నమోదు చేసి ప్రకటించాలని నియమం ఉంది. ప్రస్తుతం గుడి ఆదాయం ఎంత ఉంది అన్న విషయాన్ని ఒక అడిట్ లాయర్ ద్వారా ఎండోన్మెంట్ రూల్ ప్రకారం రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. కాబట్టి ఈ గుడిలో ఈ నియమాలన్నీ పాటిస్తున్నారా అన్న విషయాన్ని ఎండోన్మెంట్ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి, రాష్ట్ర ప్రజలకు తెలియ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.
ఇటీవల చెంబు నీల్లకు రూ.50, భక్తులపై పూజారి దురుసు ప్రవర్తన అనే వార్త పలు పత్రికలో వచ్చిన విషయం మండల ప్రజలకు విదితమే.



# హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, సమాజాన్ని సంరక్షించిన వీరుడు చత్రపతి శివాజీ...

- చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం రోజున హిందూ సామ్రాజ్య దినోత్సవం...
- నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శం..
- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి






**కరీంనగర్ వెలుతురు జూన్ 10:**
హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని , హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగన్యుడిగా పేరు గాంచిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని, క్షత్రియ రాజులందరికీ అధిపతిగా శివాజీ నీ కీర్తించారని , ఆ క్రమంలోనే చత్రపతి బిరుదులు ప్రధానం చేశారని , చక్రవర్తి అయిన శివాజీ మహారాజ్ పట్టాభి శక్తుడైన జేష్ట శుద్ధ త్రయోదశి నాడు హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్లో హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్త హాజరైన ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవం గా ఎందుకు జరుపుకుంటున్నామో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్కరికి శివాజీ పట్టాభిషేకానికి ముందు, తర్వాత చరిత్ర తెలియాలన్నారు. మొగలులు, నిజాములు, ఆదిల్ షా ల పాలన లో భారతీయులు , ప్రత్యేకించి హిందువులు మహిళల అత్యాచారాలు, భయంకరమైన ఊచకోతలను, విధ్వంసాలను చవిచూశారని తెలిపారు. బలవంతపు మతమార్పిడులు, వనరుల దోపిడి, భూముల ఆక్రమణ, దేవాలయాల ధ్వంసం , సాంస్కృతిక స్థలాల విధ్వంసం, ఇస్లామిక్ షారియా చట్టం అమలు అప్పటి భారత దేశంలో ఎక్కడ చూసినా సర్వసాధారణ మై పోయిన దృశ్యాలేనన్నారు. భారతదేశంలోని అత్యధిక భూభాగం దురాక్రమణదారుల చేతిలోకి వెళ్లిపోయి , హిందువులు సమస్తం కోల్పోయిన సందర్భమది . తమ సామర్థ్యం, తమ బలం , తమ ధర్మ మార్గం అన్నింటి పైన నమ్మకం కోల్పోయిన హిందువులలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఏకైక నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. హిందూ అస్తిత్వం తుడిచిపెట్టుకుపోతుందన్న దశలో శివాజీ నేతృత్వంలో మరాఠా సామ్రాజ్యం నిలబడిందన్నారు. బలమైన శత్రువులను సైతం ఓడించి హిందువు నిలబడగలడు చత్రపతిగా సామ్రాజ్యాన్ని , పరిపాలించగలడు అని శివాజీ నిరూపించారని తెలిపారు. ముస్లిం దురాక్రమణదారుల పాలనను అంతం చేసి , హిందూ సామ్రాజ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా శివాజీ మహారాజ్ స్థాపించిన సామ్రాజ్యపు లక్ష్యం కొనసాగిందన్నారు. భారత చరిత్రను ఇస్లామికరించే ప్రయత్నాన్ని తిరగరాసింది శివాజీ యే న న్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందువుల ఆత్మగౌరావాన్ని, సంస్కృతిని పునరుద్ధరించారని తెలిపారు. ఏ దేశం నుంచైనా దాని సాంస్కృతిని , ధర్మాన్ని తొలగించడం సాధ్యం కాదని , ఆత్మగౌరవాన్ని తొలగించడం అసాధ్యమన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ మనకు నేర్పింది ఏమిటంటే. విదేశీ దురాక్రమ దారులు మన ఆత్మగౌరం మీద దాడి చేస్తే మనం కచ్చితంగా స్పందించాలి , బానిసత్వపు సంకెళ్లను తుడిచివేయాలి, మన ఆత్మ గౌరవాన్ని పునరుద్ధరించుకోవాలి. అందుకే శివాజీ మహారాజ్ మనకు ఆదర్శం , హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి తను చేసిన కృషి వల్లనే ఆయన మనకు ఎప్పుడూ గుర్తుండిపోతారని తెలిపారు. శివాజీ అంటే పరాక్రమం, వీరత్వం , యోజన , ధర్మబద్ధ పరిపాలన, సాహసం , ధైర్యం, శక్తి , బుద్ధి, అసాధారణ నాయకత్వమన్నారు. శివాజీ తను జీవించి ఉన్న కాలం లోని అనేకమంది వీరులకు సాటి రాజులకు ప్రేరణ, అది నేటికీ కూడా అనేక దేశాల వారికి శివాజీ ఆదర్శం, అది వియత్నాం లాంటి దేశాలకు కావచ్చు లేదా ఇజ్రాయిల్ లాంటి దేశాలకు కావచ్చు అన్నారు. శివాజీ గొప్ప శిష్యుడుగా కూడా కనబడతారని, అతనికి మొదటి గురువు తన తల్లి అయిన జిజియా మాత, శారీరక రాజకీయ యుక్తులను నేర్చుకున్నవి దాదాబాయి కొండదేవ్ దగ్గర, ఆధ్యాత్మిక మైన విషయాలను సమర్ధరామదాసు,భక్తతుకారం వద్ద నేర్చుకొని తన దైన శైలిలో హిందూ ధర్మానికి కొత్త జీవాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కష్టపడి రాజ్యాన్ని కేవలం ఒక ధర్మకర్తగా కాషాయ ధ్వజానికి ప్రతినిధిగా పరిపాలన కొనసాగించి తనకంటూ ఏమి ఆలోచించని స్వార్థం లేని గొప్ప మహా నాయకుడు చత్రపతి శివాజీ. అని, సంపాదించుకున్న స్వరాజ్యాన్ని తన గురువైన సమర్థ రామదాసు చరనాల వద్ద తృణప్రాయంగా సమర్పించిన గొప్ప త్యాగమూర్తి శివాజీ అన్నారు . ప్రధానంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి ఏటా జరిపే ఆరు విశిష్ట పండుగలలో హిందూ సామ్రాజ్య దినోత్సవం కూడా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పారా ఒలింపిక్ పతక విజేత జాతీయ అవార్డు గ్రహీత వన్నెల అంజనా రెడ్డి మాట్లాడుతూ నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శమని, మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ వెనుక శివాజీ యుద్ధ రణ తంత్రమే దాగి ఉందన్నారు. ఈ ప్రోగ్రాం లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరినగర్ విభాగ్ సహా సంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, జిల్లా సంఘచాలక్ . సిప దుర్శెట్టి నిరంజనాచారి, నగర కార్యవాహ చామ మహేశ్వర్ మరియు ఇతర కార్యకర్తలు, నగర పుర ప్రముఖులు పాల్గొన్నారు

# ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యత...

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...






**హుజురాబాద్ వెలుతురు జూన్ 10:**
నిరుపేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యతని , ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం అందించినప్పుడే సర్కార్ ధావాఖానాలపై లపై నమ్మకం ఏర్పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణ బిజెపి శ్రేణులతో కలిసి స్థానిక ప్రభుత్వాసుపత్రిని గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పై, రోగుల సమస్యల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ముఖ్యంగా నిరుపేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు అందే పరిస్థితి లేదని ఆరోపించారు, పలు వైద్య విభాగాల సేవలు అరకొరగా అందే దుస్థితి లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు సరిగా లభించకపోవడంతో, నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం కోసం భూములు , ఇల్లు , వాకిలి అమ్ముకునే పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలకు ప్రభుత్వాసుపత్రిలో, అన్ని రకాల వైద్య సేవల తో నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాసుపత్రులలో మౌలిక వసతుల కల్పన కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. . ముఖ్యంగా హుజురాబాద్ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఆసుపత్రిలో రోగులు పలు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వస్తున్న ప్రజలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య భద్రత కోసం పెద్దపీట వేసిందని , ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరోగ్య భద్రత కోసం ఆలోచించి తగిన నిర్ణయాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓడ్నాల చంద్రిక బిజెపి సీనియర్ నాయకులు ఎంసా ని శశిధర్ తిప్పబత్తిని రాజు సబ్బని రమేష్ యల సంజీవరెడ్డి అంకతీ వాసు వడ్నాల విజయ్ గంట సంపత్ కొల్లిపాక వెంకటేష్ పోతుల సంజీవ్ బోరగాల సారయ్య వృత్తిక్ దేవేంద్ర మాధవి బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య గుడిపాటి కొండల్ రెడ్డి యాట రాజేష్ కన్నా క్యాష్ వెంకటేష్ గుర్రం సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న షేక్ చాంద్

### తెలంగాణ ఉద్యమకారుడు గాదె మధు(హోం గార్డ్) మృతి చాలా బాధాకరం

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 10**
మండలం సిరిపురం గ్రామానికి చెందిన గాదె మధు గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరం తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు కెసిఆర్,తెలంగాణ జేఏసీ ఏ పిలుపు ఇచ్చిన గాదె మధు ముందుండి పోరాటం చేసేవారు. అని వృత్తిరీత్యా తాను హోంగార్డు విధులు నిర్వహిస్తున్న నాడు ఉన్న ఏపీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులపై ఉస్మానియా విద్యార్థులపై జరుగుతున్న లాటి చార్జీలను చూసి చలించిపోయి, తనకు తెలంగాణ ముఖ్యమని ఉద్యోగస్తులతో రామన్నపేట నుంచి చర్లపల్లి వరకు అన్ని రకాల ఉద్యోగస్తులను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి ప్రతి పోరాటం ముందుండి చేసేవారు. అని అదేవిధంగా గ్రామంలోని యువత అంబేద్కర్ ఆశయాలను,కొనసాగించాలని, ప్రాణం పోయినా సరే విద్యను మరువకూడదని, ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలు పొందాలని ప్రతిరోజు తన స్నేహితులకు గ్రామస్తులతో తోటి ఉద్యమకారులతో, చర్చించేవారు ఇంత మంచి మనస్తత్వం ఉన్న గారే మధు యొక్క అకాల మరణం చాలా బాధాకరమని వారి కుటుంబాన్ని విధి రోడ్డున పడేయడం చాలా బాధాకరమైన విషయం అని తెలిపినారు అనంతరం గాదె మధు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన కుటుంబంలో ఉన్న చిన్న పిల్లలను దగ్గరకు తీసుకొని కండ్ల నిండా కన్నీళ్లు తెచ్చుకొని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ చాంద్ సార్ మానవత్వం చాటుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో గంగాపురం యాదయ్య ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ సిపిఐ జిల్లా నాయకులు ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉద్యమ నాయకులు ఎండి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం 25000 లకు పెంచాలని బీఎంస్ ధర్నా




**కరీంనగర్ వెలుతురు జూన్ 10:**
భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుమంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించి కార్మికుల కనీస వేతనం 25000 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు., భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి అక్రమంగా నిధులు స్వాహా చేసిన వారిని శిక్షించి, బి ఓ సి బోర్డును ప్రక్షాళన చేసి కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఈపీఎఫ్ 95 కనీస పెన్షన్ 1000 నుండి రూపాయలు ఐదువేలకు పెంచాలని, మరియు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేసి ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని పేర్కొన్నారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో వంద పడకలతో ఈస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి కార్మికులకు ఆధునిక వైద్యం అందించాలని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 000వేల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున రాబోవు కాలంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంబంధిత సిబ్బందికి మండల స్థాయి శిక్షణ


- ఎం ఈ ఓ బాలకిషన్



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
అమ్రాబాద్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, శానిటేషన్ వర్కర్లకు ( పారిశుద్ధ్య కార్మికులకు) మండల స్థాయి శిక్షణ సమావేశం ఏర్పాటు చేశామని ఎంఈఓ బాలకిషన్ అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల పరిశుభ్రత పైన అవగాహన కల్పించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా టాయిలెట్లు, తరగతి గదులు, పాఠశాలల ఆవరణ, పాఠశాల గ్రౌండ్, వంట గదులు పరిశుభ్రత మొదలైన వాటిపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మొదట వ్యక్తిగత పరిశుభ్రత తర్వాత సమాజ భాగస్వామ్యం శానిటేషన్ పై పారిశుధ్యం కార్మికులకు అవగాహన కల్పించా మని ఆయన సూచించారు. తద్వారా విద్యార్థులు అనారోగ్యా0 బారిన పడకుండా చదువుపరంగా అభివృద్ధి చెందుతారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ ఎల్లయ్య సి ఆర్ పి లు, ప్రధానోపాధ్యాయులు, పారిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను నియమించడంపై హర్షం

నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంబు వెంకటరమణ




**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా అధిష్టానం నియమించడం హర్షనీయం అని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంభు వెంకటరమణ అన్నారు.కానీ అపార అనుభవం ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చెక్కచెదరకుండా అధికారం



లేకున్నా ఒక్క తాటిపై ఉంచిన వంశీకృష్ణ కు మంత్రి పదవి వస్తదని ఈ నియోజకవర్గ ప్రజలందరూ ఆశించారు. కానీ అధిష్టానం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడువంశీకృష్ణను నియమించడం పట్ల అచ్చంపేట నియోజకవర్గం ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని నాగర్ కర్నూల్ జిల్లాకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకుడు సంబు వెంకటరమణ ఉమామహేశ్వర పాలకమండలి సభ్యురాలు సంబు శోభ మండల మాజీ కోషన్ నెంబర్ అబ్దుల్ రహీం మాజీ ఎంపిటిసి శివాజీ, శ్రీనివాసులు సత్యనారాయణ కొండపల్లి వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 10**



మండల కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రవేట్ కార్యక్రమానికి విచ్చేసిన నందుకు, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ తరపున ఆయన శాలువా కప్పి, సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు వనం నరసింహా, కేశవ్ దాస్, వెంకటేశం, గొలుసుల ప్రసాద్, మహమ్మద్ రిజ్వాన్ మచ్చ గిరి, మొహమ్మద్ ఆరిఫ్, లవణం సాయి, కందుల శివ, నంగునూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

## రాజీమార్గం తోనే సమస్యలు పరిష్కారం

- ఈ నెల 14న జరిగే లోకాదాలతో వినియోగించుకోవాలి
- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 10**

రాజీమార్గమే రాజ మార్గం అని, ఈ నెల 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష లు పిలుపునిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన సమన్వయం మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ క్షణికావేశంలో కొన్ని నేరాలు చేస్తుంటారని ఆ నేరాలను గుర్తించి నేరస్తుల మరియు ఫిర్యాదుదారు యొక్క సమయాన్ని కాపాడుకునే విధంగా రాజీమార్గమే రాజ మార్గమని ఆ విధంగా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు లోక్ ఆదలతును,వినియోగించుకునే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కాక్రమంలో రామన్నపేట ఎస్ఐ పి.మల్లయ్య, మోత్కూర్ ఎస్ఐ నాగరాజు, అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం అందజేత



**మునుగోడు, జూన్ 10 (వెలుతురు):**

గత 16 నెలల నుండి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాకున్నా పంచాయతీ కార్యదర్శులే సొంత డబ్బులు ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతున్నారని పంచాయతీ కార్యదర్శిల మండల అధ్యక్షుడు చిత్రం రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు.వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఇంచార్జ్ ఎంపీడీవో మేకల విజయభాస్కర్,ఎంపిఓ స్వరూప రాణిలకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి,లింగస్వామి,వెంకటేష్,శ్రీనివాస్,పుష్ప,సరిత, అనిత తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి: తపస్



**మెదక్ వెలుతురు జూన్ 10:**

తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, బదిలీలు పదోన్నతులు చేపట్టాలని,పి ఆర్ సి ప్రకటన, సిపిఎస్ రద్దు , పెండింగ్ బిల్లుల విడుదల, జీవో 317 బాధితుల అందరికీ న్యాయం చేయడం, ఐదు డిఏలు పెండింగ్ ఉన్నప్పటికీ రెండు ప్రకటించి, ఒకటి అమలు చేయడం దారణమని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాద్యులు నర్సింలు, శ్రీధర్ రెడ్డి, సిద్ధూ, నరేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఘనంగా హన్మండ్ల భాస్కర్ జన్మదిన వేడుకలు



**బెజ్జంకి వెలుతురు జూన్ 10:**

బెజ్జంకి-తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మ0డ్ల భాస్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. గుండారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో హన్మండ్ల భాస్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజులు పురస్కరించుకొని కేకు ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండారం మాజీ ఎంపీటీసీ ఎలుక దేవయ్య పూర్వ విద్యార్థులు సాన వేణు గొడ్డటి బాబు పర్స నాగరాజు పోతుల హరీష్ సామీడి పవన్ గునుకుల కొండాపూర్ పాలకేంద్రం చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ చార్జీలను పెంచి విద్యార్థులపై భారం మోపడం సరికాదు

- పెంచిన చార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలి.
- బీసీ నేత జాజుల లింగంగౌడ్ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్ పాస్ చార్జీలను 20 శాతం పెంచడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్టీసీ బస్సు ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే గ్రామీణ,పట్టణ ప్రాంత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మళ్ళీ 20 శాతం చార్జీలు పెంచితే బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల పైన భారం పడుతుందన్నారు సగటున నెలకు రూ.250 నుంచి రూ.350 వరకు సామాన్య ప్రజల పైన,విద్యార్థుల పైన భారం పడుతుందని అన్నారు.ఒక వైపు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ మరోవైపు చార్జీలు పెంచుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో బస్సు భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం.

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికల అనర్హత పిటీషన్ ను హైకోర్టు కొట్టివేత

- ఎర్రజెండా గెలుపును జీర్ణించుకోలేక కూనంనేనిపై తప్పుడు పిటిషన్.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి నందులాల్ అగర్వాల్ తక్షణమే క్షమాపణ చెప్పాలి.
- సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 10**

కొత్తగూడెం గడ్డపై తాడిత పీడిత జనాల పక్షాన కార్మిక కర్షకుల ప్రజా గొంతుకై అసెంబ్లీ లోపల,బయట గర్జించే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయాన్ని జీర్ణించుకోలేకనే తప్పుడు పద్ధతులో ఎన్నికల అనర్హత పిటీషన్ దాఖలు చేశారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, మండల సహాయ కార్యదర్శి ఎర్ర.రమేష్ గౌడ్ ఆరోపించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై నందులాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేతను హర్షం వ్యక్తం చేస్తూ, రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఊట్కూరి నర్సింహ్మ. మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ,కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ జెండా ఎత్తుకొని నిత్యం తాడిత పీడిత జనాల పక్షాన నిలబడి ఎన్నో నిర్బంధాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నాడని ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా బయ్యారం గనుల అవినీతిపై రాజీ లేని పోరాటం సాగించిన నీతి నిజాయితీ గల గొప్ప కమ్యూనిస్టు యోధుడని, ఆవగింజంత కూడా అవినీతి మరక అంటని జననేత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలబడి 30 వేలకు పైగా భారీ మెజార్టీతో గెలుపొందాడని అన్నారు. ఈ విజయాన్ని చూసి ఓర్వలేక కొత్తగూడెం కు చెందిన నందులాల్ అగర్వాల్ ఎన్నికల అఫిడవిట్ పై వక్ర బుద్ధితో పిటిషన్ దాఖలు చేశారని ఆ పిటీషన్ పై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి నేడు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి అనర్హత పిటీషన్ కొట్టివేసిందని అన్నారు.ఈ తీర్పు కమ్యూనిస్టుల నిబద్ధతకు నిజాయితీకి విలువలకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి తీర్పులతో న్యాయ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగే విధంగా ఉంటుందని అన్నారు. తక్షణమే నందులాల్ అగర్వాల్ కూనంనేని సాంబశివరావుకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సిపిఐ సీనియర్ నాయకులు వీరమళ్ళ వెంకటయ్య, గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి సహస్రకు అండగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



### ఉచితంగా వైద్యం అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి

### మంత్రి ఆదేశాలతో రెయిన్‌బో హాస్పిటల్‌కు వెళ్లి సహస్ర ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నా హైదరాబాద్ డీఎంహెచ్‌వో, డాక్టర్ వెంకట్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**

ఈ నెల 5న పెద్దపల్లి జిల్లాలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో, అదే జిల్లాలోని బసంత్‌నగర్‌కు చెందిన గుంటిపల్లి రాము, ఆయన భార్య అనూష మరణించారు. వీరి మూడున్నర సంవత్సరాల కూతురు సహస్ర తీవ్రంగా గాయపడింది. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆమెను తొలుత కరీంనగర్‌కు, అక్కడి నుంచి మంగళవారం హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌కు తరలించారు. సహస్ర పరిస్థితిపై మీడియాలో వచ్చిన వార్తలు చూసి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు చలించిపోయారు. సహస్ర ఆరోగ్య






పరిస్థితిపై వాకబు చేశారు. చిన్నారి సహస్రకు పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. మంత్రి ఆదేశాలతో హైదరాబాద్ డీఎంహెచ్‌వో, డాక్టర్ వెంకట్ రెయిన్‌బో హాస్పిటల్‌కు వెళ్లి సహస్ర ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారిని ఓదార్చారు. సహస్ర వెన్నుపూసకు తీవ్రగాయమైందని, ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని డాక్టర్లు వివరించారు. సహస్రకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు డీఎంహెచ్‌వో వెంకట్ సూచించారు. ఇందుకయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని హాస్పిటల్ యాజమాన్యానికి వివరించారు.

## బస్తీదవాఖానలో ఖాళీగా వున్న వైద్య అధికారి పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన వాక్-ఇన్ ఇంటర్వ్యూ

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వెలుతురు జూన్ 10:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా..
ప్రకటన నెం :2765 తేదీ :10.06.2025 ,
లేఖ సంఖ్య : Rc.No.2765 /NUHM/BDK/DM&HO/MDCL/2025
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా నందు బస్తీదవాఖానలో ఖాళీగా వున్న వైద్య అధికారి పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన వాక్-ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేయుటకు అర్హత కల్గిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించుటకు
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా సి ఉమాగౌరి ప్రకటన ఇవ్వడమైనది.
వైద్య అధికారి పోస్టులకు అర్హతలు మరియు నియామక వివరాలు
విద్యార్హతలు:
ఎంబీబీఎస్ డిగ్రీ, తెలంగాణ రాష్ట్ర వైద్య మండలిలో నమోదు కావాలి.
అర్హత కలిగిన వయస్సు:
కనిష్టం 18 సంవత్సరాల నుండి గరిష్టం 44 సంవత్సరాలు.
వయస్సు సడలింపు:
1. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీఎస్ (నాన్-క్రీమీ లేయర్‌కు చెందినవారు) - 5 సంవత్సరాలు.
2. ఎక్స్-సర్వీస్ మెన్/వుమెన్ (ఎస్సీ, ఎస్టీ, బీసీ - నాన్-క్రీమీ లేయర్‌కు చెందినవారు) - 5 సంవత్సరాలు.
3. ఎక్స్-సర్వీస్ మెన్/వుమెన్ (ఓసీ, బీసీ - నాన్-క్రీమీ లేయర్‌కు చెందనివారు) - 3 సంవత్సరాలు.
4. అంగవైకల్యం కలిగినవారు (సదరం సర్టిఫికెట్ కలిగినవారు) - 10 సంవత్సరాలు.
దరఖాస్తు విధానం:
పూర్తి చేసిన దరఖాస్తు ఫారమ్‌తో ఒక ఫోటో జతచేసి, జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్, 1వ అంతస్తు, F1 - అంతాయిపల్లి - 500078 వద్ద సమర్పించాలి.
వాక్-ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 13 జూన్ 2025, ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు.
దరఖాస్తు ఫారం మరియు అదనపు సమాచారం:
దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరాల కోసం https://medchal-malkajgiri.telangana.gov.in/ వెబ్‌సైట్‌ను పొందగలరు.

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన సందర్భంగా బ్రెడ్లు, పండ్ల పంపిణీ

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా తార్నాక ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్టీసీ ఆసుపత్రిలో రోగులకు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో బ్రెడ్లు మరియు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ గురించి బీసీ గురుకులాల పెంపు గురించి అనేక పోరాటాలు చేశారని అన్నారు. జాతీయ స్థాయిలో బీసీ కులగణన చేయాలని, విద్య ఉద్యోగ రంగాల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అనేక పోరాటాలు చేశారని అన్నారు. సామాజిక న్యాయమే ఏజెండాగా పార్టీలకు అతీతంగా బీసీల సమస్యలను ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీకి తీసుకువెళ్లిన ఘనత జాజూల శ్రీనివాస్ గౌడ్ కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నరసింహ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ రవి కిరణ్ ఎడ్ల సంపత్ వేణుగోపాల్ బండి నరేష్ రవీందర్ వెంకట్ వంశీ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

### ప్రతి పేదవాడికి నాణ్యమైన ఆహారం వైద్యం అందాలి: విక్రమ్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**

మంగళవారం రోజున జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని గాంధీ హాస్పిటల్ లో ఆవరణలో రోగులకు, రోగుల బంధువులకు అన్నదానం, బిరియాని ప్యాకెట్లు పంపిణీ చేసిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్... విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థి సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పేదలకు పెద్ద ఎత్తున బిర్యాని ప్యాకెట్లు పంపిణీ జరిగింది హాస్పిటల్స్ వద్ద రోగులకు వారి బంధువులకు కనీస వసతులు లేవని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు 30 సంవత్సరాలుగా బీసీల హక్కుల గురించి నిస్వార్థం పోరాటం చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహిస్తామని విక్రమ్ గౌడ్ గారు తెలిపారు కార్యక్రమంలో బిసి జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి గారు, బీసీ యువజన సంఘం కార్య నిర్వాహక అధ్యక్షుడు నరేష్ ప్రజాపతి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజేందర్ మాదేశి, ఇంద్రం రజక,భార్గవ గౌడ్,వంశీ, కాలేరు రంజిత్, వెంకటేష్ గౌడ్, గౌతం ప్రజాపతి, శ్రీకాంత్, భరత్ కుమార్ మరియు పెద్ద ఎత్తున విద్యార్థి యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి హాకీ సబ్ జూనియర్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు

- రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి
- ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 10:**

ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని మైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ సబ్ జూనియర్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. టోర్నమెంట్ లో ఉమ్మడి జిల్లాల జట్లు పాల్గొనగా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. టోర్నమెంట్ విజేతగా హైదరాబాద్ జట్టు నిలిచింది. నిజామాబాద్, నల్గొండ రెండు, మూడవ స్థానాలను సాధించాయి. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల నిర్వాహకులకు అభినందనలు తెలియచేశారు. తెలంగాణా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, యూనుస్ అక్బని రాష్ట్రపాల్ తో పాటు పలువురు క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ హటావో, బంజారా బచావో. లంబాడీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

*గుగులోత్ నరసింహ నాయక్*
*ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం*
*తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు*

**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**
తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న లంబాడీ సామాజిక వర్గాన్ని మంత్రి వర్గంలో స్థానము కల్పించకపోవడం లంబాడీలను అవమానించడమే.. లంబాడీలను కాంగ్రెస్ పార్టీ చాలా చిన్న చూపు చూస్తుందని మండిపడ్డపడ్డారు ఈరోజు గిరిజనులకు లంబాడి సామాజిక వర్గానికి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యంగా సమైక్య ఆంధ్రలో తెలంగాణ ప్రజలకు ఏరకంగా అయితే ద్వితీయ శ్రేణి పౌరులు గా చూశారో ఈ రోజు కాంగ్రెసు పాలనలో రేవంత్ రెడ్డి లంబాడీ సామజిక వర్గాన్ని తృతీయా శ్రేణి పౌరులుగా చూస్తున్నారు, ..ముఖ్యంగా లంబాడీల ఓట్లు తోనే లంబాడీల భిక్ష తో ముఖ్యమంత్రి సీటు ఎక్కి లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం దారుణమని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు ఈరోజు లంబాడీలను ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లంబాడీలను తృతీయ శ్రేణిగా పౌరులుగా చూస్తా ఉన్నారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న లంబాడి సామాజిక వర్గాన్ని ఈరోజు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడీలకు అవమానం చేసినట్లే కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లంబాడి సామాజిక వర్గానికి చెందినటువంటి ఎమ్మెల్యేలు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేసి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి రావాలని హెచ్చరిస్తా ఉన్నాం రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్నటువంటి లంబాడి సామాజికవర్గాన్ని మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడి సామాజిక వర్గాన్ని అవమానం చేసినట్టే, డిప్యూటీ స్పీకర్ పదవీ చేతికి ఆరో వేళ్ళు లాంటిది గిరిజనులకు మంత్రి పదవి భిక్ష కాది అది హక్కు..ఈ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుని అందరూ సమానమనే సామజిక న్యాయం కాంగ్రెస్ తో సాధ్యమని చెప్పి తెలంగాణ లో అత్యదిక జనాభా ఉన్న లంబాడీలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీకి గిరిజన సమాజం లంబాడి సమాజం ప్రశ్నిస్తుంది, అందుకే కాంగ్రెస్ పార్టీ హటావో లంబాడీలను బచావో కాంగ్రెస్ పార్టీ హటావో బంజారా బచావో రేవంత్ రెడ్డి హటావ్ బంజారా జాతి బచావో నినాదంతో భవిష్యత్తు కాలంలో కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీ లు, ఏమ్మెల్సీ మరియు ఇతర పార్టీ పదవులకు తమ పదవులకు రాజీనామా చేసి బయటికి రావాలని హెచ్చరించారు, రాజీనామా చేయకపోతే తాండాలలో తండా పొలిమేరలో కూడా దాటనివ్వమని హెచ్చరిస్తా ఉన్నాం. మిమ్మల్ని తాండ నుంచి గిరిజన సమాజం నుంచి బహిష్కరణ గురి చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తా ఉన్నాం. మీకు సిగ్గు శరం ఉంటే గిరిజన ప్రజల పైన ప్రేమ ఉంటే ఆ పార్టీ పదవులకు వెంటనే రాజీనామా చేయాలి ఎమ్మెల్యేలకు కార్పొరేషన్ చైర్మన్ లకు ఎమ్మెల్సీ పదవీకి ఎంపీ పదవులకు రాజీనామా చేసి గిరిజన సమాజంలోకి ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటున్నాం, మీరు రాజీనామా చేయకపోతే మిమ్మల్ని కచ్చితంగా ప్రజాక్షేత్రంలో బొంద పెడుతాం అని హెచ్చరిస్తున్నాం, గిరిజనులు ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకొస్తే తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు అనేక ఇబ్బందులు కల్పిస్తూ అవమానాల గురిచేస్తూ ఎక్కడ చూసినా గిరిజనుల పైన దాడులు గిరిజన భూములు లాక్కోవడం గిరిజనుల పైన అత్యాచారం చేయడం గిరిజన రైతులను జిల్లాలో పెట్టడం గిరిజన ఉద్యోగులపై కక్ష సాధింపు చేయడం గిరిజన నిరుద్యోగులను జైల్లో పెట్టడం ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ కుట్రలను గిరిజన సమాజం ఇప్పటికైనా అర్థం చేసుకున్నది.. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న రెండు సార్లు లంబాడీల కు మంత్రి పదవులు ఇచ్చి లంబాడీలకు పెద్ద పీట వేశారని చెప్పారు.. ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడీల ఆస్తులను కొల్లగొట్టి ప్రశ్నించే బంజారా బిడ్డలను, బంజారా రైతులను, బంజారా ఉద్యోగులను, బంజారా నిరుద్యోగ యువతకు జైల్లో పెడుతూ గిరిజన డిక్లరేషన్ ఇదే అని హుకుం జారీ చేసినట్లు ఉంది.. దీనిపై కచ్చితంగా బంజారా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు..



## 60 లక్షల వ్యాయామంతో నూతన సీసీ రోడ్ పనులను ప్రారంభించిన శాసనసభ్యులు దానం నాగేందర్, డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 10:**
మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని స్ట్రీట్ నంబర్ 7 లో 60 లక్షల వ్యాయామంతో నూతన సీసీ రోడ్ పనులను ఖైరతాబాద్ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు దానం నాగేందర్ మరియు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, ప్రభాకర్, యాదగిరి, గణేష్, కృష్ణ, ఓం ప్రకాష్, ప్రియ రాజ్, పూర్ణచందర్, జాకి, మహేష్, జైస్వాల్, అనీష్, నదీమ్, జ్యోతి రెడ్డి,బిందియా, రమేష్, అజర్, మజీద్, పాషా, పురుషోత్తం, సర్ఫారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మునుగోడు బీసీ సంక్షేమ సంఘం



**మునుగోడు వెలుతురు జూన్ 10:**
మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చేయడం జరిగింది. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు కోసం ఢిల్లీలో ఎన్నో కార్యక్రమలు చేసి కులగణన ను సాధించిన నాయకుడు అని అన్నారు అదేవిధంగా బీసీ విద్యార్థుల కోసం స్కాలర్ షిప్ ఫీజ్ రియంబర్స్ మెంట్ వంటి పథకాలు పెట్టించిన వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటాజు వెంకటాచారి,మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న,ఈదులకంటి కైలాష్, అయితగొని యాదయ్య గౌడ్,యడవెల్లి సురేష్, గజ్జల కిషన్,ఆరేళ్ల సైదులు,జంగిలి నాగరాజు, మంటిపెల్లి లక్ష్మణ్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

**అన్నమయ్య,జూన్10( వెలుతురు):**
అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారని విమర్శించారు. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటు-వంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు.

## రఘువంశీ హత్యకేసు

తరలించారు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసే క్రమంలో పోలీస్ బందోబస్తు మధ్య ఆమెను మేఘాల పోలీసులు తీసుకుని వెళ్లారు. ఆమె యూపీలో పోలీసులకు పట్టుబడింది. ఆమె ట్రాన్సిట్ రిమాండ్‌లో ఉంది. మరోవైపు, రఘువంశీని హత్య చేసిన సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహ, అతడి స్నేహితులను మేఘాలయ పోలీసులు విచారిస్తున్నారు. ఇక సోనమ్ తనకు ఎవరో మత్తుమందు ఇచ్చి యూపీకి తీసుకొచ్చారని విచారణలో తొలుత పేర్కొన్నట్టు- యూపీ అడిషనల్ జనరల్ అమితాబ్ యశ్ వెల్లడించారు. 'సోమవారం ఆమె ఘాజీపూర్‌లోని ధాబా వద్దకు చేరుకుంది. ఆ తరువాత తన కుటు-ంబానికి తాను ఎక్కడున్నదీ సమాచారం అందించింది. పోలీసులు తానున్న చోటకు వస్తారని తెలిసి ఇలా చేసింది. ఆమె కుటు-ంబసభ్యులు వెంటనే మధ్యప్రదేశ్ పోలీసులకు సమాచారం అందించారు. వారు యూపీలో స్థానిక పోలీసులను అలర్ట్ చేశారు. దీంతో, వారు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. తనకు ఎవరో డ్రగ్స్ ఇచ్చి అక్కడ వదిలిపెట్టారని ఆమె పేర్కొంది. ఆ తరువాత ఆమెను మెడికల్ చెకప్‌కు పంపించాము'సోనమ్‌కు పోలీసుల దర్యాప్తు తీరుతెన్నుల గురించి ఏమీ తెలియదు. బాధితురాలిగా నటించి తప్పించుకుందామని అనుకుంది. కానీ మేఘాలయ పోలీసుల అద్భుతంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసును వారే హ్యాండిల్ చేస్తున్నారు' అని యశ్ అన్నారు. రాజా హత్యలో అతడి భార్య సోనమ్ ప్రధాన సూత్రధారి అని మేఘాలయ పోలీసులు బలంగా విశ్వసిస్తున్నారు. ఎ÷-లాన్ ఆమెదే అని అనుమానిస్తున్నారు. భర్తను హత్య చేయించేందుకు కాంట్రాక్ట్ కిల్లర్‌లను రంగంలోకి దిపిందని చెబుతున్నారు. రాజాను నిందితులు హత్య చేసి ఓ లోయలో పడేశారు. దాదాపు రెండు వారాల తరువాత అతడి మృతదేహం పోలీసులకు లభించింది. అక్కడికి సమీపంలోనే రక్తపు మరకలు ఉన్న కొడవలిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన జరిగిన ప్రాంతానికి సమీపంలో ఇతర నిందితులతో కలిసి సోనమ్ ఉన్నట్టు సీసీటీ-వీల్లో కనిపించింది. మరోవైపు, రాజా హత్యకు కారణమైన వారిని మరణ శిక్ష విధించాలని మృతుడి కుటుంబం డిమాండ్ చేస్తోంది. నిందితులందరినీ మేఘాలయ పోలీసులు విచారిస్తున్నారు.

## అతి తక్కువ సమయంలో దొంగతనం కేసును చేదించిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ, డిఎస్పిలు

**తూప్రాన్ వెలుతురు న్యూస్ జూన్ 10:**
వృద్ధ మహిళను మోసం చేసి మత్తులోకి నెట్టి, బెదిరించి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దోపిడీ చేసిన జంట ను మనోహరబాద్ పోలీసులు అరెస్టు చేసి, దొంగిలించిన మొత్తం బంగారు, వెండి ఆభరణాలను స్వాదినం చేసుకున్నారు

నిందితుల వివరాలు :
1. బాదనపురం పెంటయ్య (30), వృత్తి: ట్రాక్టర్ డ్రైవర్, నివాసం: కొప్పులపల్లి
2. పాంబండ వరలక్ష్మి (30), వృత్తి: కూలీ, నివాసం: వట్టూరు

నిందితుల గత చరిత్ర:
ఈ ఇద్దరూ నిందితులు గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నవారు. మొదటి ముద్దాయి ఆన్లైన్ గేములకు బానిస అయ్యి, ఆర్థిక సమస్యలు, అప్పుల భారం మరియు చెడు అలవాట్ల కారణంగా ఈ నేరానికి పాల్పడగా, రెండవ నిందితురాలు అతనికి పూర్తిగా సహకరించింది.

నేరం వివరాలు:
తేదీ 07-06-2025 నాడు ముందుగా వేసుకున్న పథకం ప్రకారం నిందితులు ఇద్దరూ, తుప్రాన్ నుండి బయలుదేరి, తగిన అవకాశం కోసం చూస్తుండగా, గజ్వేల్ బస్ స్టాండ్ వద్ద ఒంటరిగా వచ్చిన వృద్ధ మహిళను చూసి, ఆమెను టార్గెట్ చేసి, మాయ మాటలతో నమ్మకాన్ని కలిగించారు. అనంతరం ఆమెను గౌరారం వద్ద వదిలివేస్తామని చెప్పి, పరికీబండ గ్రామ శివారులోని కాత్యాయిని గుడి వద్దకు తీసుకెళ్లి మత్తు మందులు తాగింపజేసి, మధ్యలో లేచిన ఆమెను చంపుతామని బెదిరించి, బలవంతంగా ఆమె మెడలోని బంగారు నల్లపూసల తాడు, చెవికమ్మలు మరియు వెండి కాళ్లకడియాలను దొంగిలించి పరారయ్యారు.



తదుపరి ఘటన:
తేదీ 10-06-2025న ఇద్దరు నిందితులు, ఆ ఆభరణాలను అమ్మడానికి వెల్లుతున్న సమయంలో పోలీసులు వారిని దండుపల్లి వద్ద విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. విచారించగా నేరాన్ని అంగీకరించారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:
బంగారు నల్లపూసల తాడు (సుమారు 1 తులం)
బంగారు చెవికమ్మలు (సుమార్సు తులం)
వెండి కాళ్లకడియాలు (సుమారు 50 తులాలు)
దొంగిలించిన బజాజ్ పల్సర్ బైక్ (నకిలీ నంబర్ ప్లేట్ తో)
నేరానికి ఉపయోగించిన రెండు సెల్ ఫోన్లు- అతితక్కువ సమయంలో కేసును చేదించిన తూప్రాన్ సీఐ.రంగ కృష్ణను మరియు ఎస్సై సుభాష్ గౌడ్
కానిస్టేబుళ్లు పి.గోవర్ధన్ రావ్, కె.రాధాకృష్ణన్, బి.బిక్షపతి లను జిల్లా ఎస్పీ మరియు తూప్రాన్ డిఎస్పి వారిని అభినందించారు.

తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ పౌరులు అపరిచితులపై నమ్మకాన్ని పెట్టవద్దని, ముఖ్యంగా వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## గంగిడి మనోహర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య జన్మదినం సందర్బంగా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకి పండ్లు, బ్రేడ్డు పంపిణి....

**మునుగోడు వెలుతురు జూన్ 10:**
బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి డా॥గంగిడి మనోహర్ రెడ్డి గారి మరియు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య గారి జన్మదినం సందర్భంగా మునుగోడు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి రోగులకి పండ్లు మరియు బ్రేడ్స్ పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మదా గారు .బిజెపి రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి.బిజెపి జిల్లా అధికార ప్రతినిధి





మాదగోని నరేందర్ గౌడ్.బిజెపి బిసి మోర్చా రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శి ముంగి ధనుంజయ.నియోజకప్రచార కార్యదర్శి బండారు యాదయ్య.కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య సీనియర్ నాయకులు పందుల నర్సంహ్మ.నీరుడు రాజారాం.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు అక్కెనపల్లి సతీష్.పందుల యాదయ్య.మండల పార్టీ ఉపాధ్యక్షుడు చోల్లేటి బ్రహ్మ చారి.కర్నాటి శేఖర్ గౌడ్.కొత్తశంకర్.బొల్గురి కృష్ణ.మండల పార్టీ కార్యదర్శి మారెడ్డివెంకట్ రెడ్డి. కూరెళ్ళ శివ రామ్.కిసాన్ మోర్చామండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్.బిజెవైయం మండల నాయకులు ఓడిగ స్వామి.ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి నెల్లకంటి రమేష్. పోలే వెంకటేశ్వర్లు. పెరమద్ద రామ్.మునుగాల శ్రీనివాస్ చారి.జక్కల కృష్ణ.స్టాఫ్ నర్సులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఉప్పునూతల గణేష్ కుమార్తెలు కుమారుని పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న సిపిఐ నాయకులు

**మునుగోడు వెలుతురు జూన్ 10:**
సింగారం మాజీ సర్పంచ్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేష్ తమ్ముడు ఉప్పునూతల గణేష్ కుమార్తెలు కుమారుని పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది ఈ వేడుకలలో చిన్నారులను ఆశీర్వదించిన సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను మండల కార్యవర్గ సభ్యులు ఈధులకంటి కైలాసం కుంభం లక్ష్మారెడ్డి చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి సింగారం మోకాళ్ళ పరమేష్ బండారి శంకర్ గ్రామానికి చెందిన ముసలయ్య రాములు తదితరులు ఉన్నారు.

## జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి పుట్టినరోజు ను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి, పండ్లు పంపిణీ చేసిన బిసి సంఘం



**నారాయణపురం వెలుతురు జూన్ 10:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల నాయకుడు మునుగోడు ముద్దుబిడ్డ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి పుట్టినరోజు సందర్భంగా చౌరస్తా లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది అదేవిధంగా పండ్లుపంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లపల్లి లక్ష్మణ్, యువజన సంఘం అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొల్లూరి నవీన్, నియోజకవర్గ కార్యదర్శి కట్కూరు శ్రీకాంత్, నియోజవర్గ కార్యదర్శి సుర్వి శ్రీకాంత్ , షరీఫ్, విడం సాయి, వెంకటేష్, లింగస్వామి, అనిల్ ,ప్రదీప్, కైసర్, ప్రకాష్, ఆకాష్, రామ కృష్ణ, యశ్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ వెలుతురు న్యూస్ జూన్ 10:**
మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో బోధన్ రోడ్ లో గాంధీనగర్ ఏరియాలో గల ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ముందుగా నిర్మాణ పనులపై కలెక్టర్ మ్యాప్ పరిశీలిస్తూ పంచాయతీరాజ్ డిఇ పాండురంగారావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావును పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు,నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ డిజిట్ కు భారత్ పేదరికం



**న్యూఢిల్లీ జూన్ 10, ( వెలుతురు)**

భారత్, పాకిస్థాన్ మధ్య పేదరిక స్థాయిలలో గణనీయమైన వ్యత్యాసం ఉందని తాజాగా ప్రపంచ బ్యాంకు గ్లోబల్ పావర్టీ డేటా స్పష్టం చేసింది. వరల్డ్ బ్యాంకు డేటా రెండు దేశాల ఆర్థిక ప్రగతి, పాలన వ్యవస్థల ప్రభావం, సామాజిక సంక్షేమ విధానాల ఫలితాలను ప్రతిబింబిస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో తీవ్రమైన పేదరిక రేటు2011లో 22.5%గా ఉండగా.. అది 2021 నాటికి 10%కి తగ్గింది. అంతేకాదు, 2024 నాటికి ఈ రేటు సింగిల్ డిజిట్‌కు తగ్గిపోవచ్చని అంచనాలు ఉన్నాయి. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ఆహార రాయితీలు వంటి సంక్షేమ పథకాలు ఈ పురోగతికి దోహదం చేశాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం, మహిళల ఆర్థిక భాగస్వామ్యం, డిజిటల్ లావాదేవీల విస్తరణ కూడా పేదరికం తగ్గుదలకు దోహదం చేశాయని తెలిపింది.జనాభాలో ఎంత శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువ నివసిస్తున్నారో నిర్ధారించడానికి ద్రవ్యోల్బణాన్ని దాని ప్రాథమిక సూచికలలో ఒకటిగా వరల్డ్ బ్యాంకుపరిగణనలోకి తీసుకుంది. తన ప్రపంచ ఆదాయ పరిమితిని ఓ వ్యక్తికి రోజుకు 2.15 డాలర్లు నుంచి 3 డాలర్లకు సవరించింది. ప్రపంచ బ్యాంకు పేదరికం, భాగస్వామ్య శ్రేయస్సు నివేదిక ప్రకారం.. 2012- 2022 మధ్య, ప్రతి వ్యక్తి ఆదాయంలో పెరుగుదల సవరణ ఉన్నప్పటికీ, భారతదేశంలో తీవ్ర పేదరికం మొత్తం జనాభాలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గింది.భారత్‌లో 2022-23 నాటికి 75.24 మిలియన్ల మంది ప్రజలు తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారని, ఇది 2011-12లో 344.47 మిలియన్లతో పోల్చితే భారీ తగ్గుదల అని నివేదిక పేర్కొంది. కేవలం 11 ఏళ్లలో పాకిస్థాన్ మొత్తం జనాభా కంటే ఎక్కువ మంది భారతదేశంలో తీవ్ర పేదరికం నుంచి బయటపడటం విశేషం.విచారకరంగా పాకిస్థాన్ విషయానికొస్తే కథ దీనికి విరుద్ధంగా ఉంది. 2017- 2021 మధ్య 5 ఏళ్లలో తీవ్ర పేదరికం 4.9 శాతం నుంచి 16.5 శాతానికి పెరిగింది. పాక్ గృహ ఆదాయం, వ్యయ సర్వే కారణంగా పరిస్థితి చాలా దారుణంగా ఉండొచ్చని విశ్లేషకులు సూచిస్తున్నారు.పాకిస్థాన్‌లో ఆర్థిక సంక్షోభం, పేదరికం మరింత తీవ్రమవుతుండటం గమనార్హం. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం.. పాకిస్థాన్‌లో పేదరిక రేటు 2018లో 34.2%గా ఉండగా.. 2023 నాటికి అది 39.4%కి పెరిగింది. గత ఐదేళ్లుగా పాక్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ద్రవ్యోల్బణం, ఐఎంఎఫ్ రుణాలపై ఆధారపడటం, ఆ దేశ కరెన్సీ విలువ పతనం, పాలనా అస్థిరత ప్రధాన కారణాలు. ముఖ్యంగా నిత్యావసర, ఇంధన ధరల పెరుగుదల, ఉద్యోగ అవకాశాల కొరత దాయాది దేశంలో పేదరికాన్ని తీవ్రతరం చేస్తున్నాయి.ఆయుధ సామాగ్రి వ్యయాలు, ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు నిధుల వినియోగం, సామాజిక పథకాలకు తక్కువ కేటాయింపులు ఇవన్నీ పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయని నివేదిక తెలిపింది.వాస్తవంగా చూస్తే, వేగంగా పేదరికాన్ని తగ్గిస్తోన్న అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటిగా నిలుస్తోంది. మరోవైపు, పాకిస్థాన్ ఆర్థిక స్థిరత్వాన్ని కోల్పోయి, అంతర్గత రాజకీయ అస్థిరత వల్ల సామాజిక రంగాల్లో వెనుకడుగు వేస్తోంది.ప్రస్తుతం పాక్ పేదరికం నుంచి బయటపడాలంటే రాజకీయ స్థిరత్వం, ప్రజాపాలనలో పారదర్శకత, వ్యవస్థాపిత సంక్షేమ విధానాలు, విద్య, ఆరోగ్య రంగాల్లో మరింత పెట్టుబడి అవసరమని ప్రపంచ బ్యాంకు నివేదిక స్పష్టం చేసింది.

## రాణా గుట్టు విప్పేస్తాడా...



**ముంబై, జూన్ 10, ( వెలుతురు)**

2008 ముంబై దాడులతో సంబంధం ఉన్న ఈ కేసులో రాణా ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడుతున్నాడు. అతను ఇప్పుడు అమెరికాలో అదుపులో ఉన్నాడు. అతని నుంచి రాబోయే సమాచారం ఎన్నో రహస్యాలను వెలికితీసే అవకాశం ఉంది.తహవ్వుర్ రాణా, ఒక కీలక వ్యక్తిగా అంతర్జాతీయ ఉగ్రవాద కేసులలో తన పేరును నమోదు చేసుకున్న వ్యక్తి. 2008 ముంబై దాడులతో సంబంధం ఉన్న ఈ కేసులో రాణా ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడుతున్నాడు. అతను ఇప్పుడు అమెరికాలో అదుపులో ఉన్నాడు. అతని నుంచి రాబోయే సమాచారం ఎన్నో రహస్యాలను వెలికితీసే అవకాశం ఉంది.తహవ్వుర్ హుస్సేన్ రాణా, ఒక కెనడియన్ వ్యాపారవేత్త, ముంబై దాడులకు సంబంధించిన ఆరోపణలలో ప్రధాన వ్యక్తిగా చర్చించబడుతున్నాడు. అతను డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో కలిసి లష్కర్-ఏ-తోయిబాకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. రాణా తన ఇమ్మిగ్రేషన్ సంస్థ ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు సహాయం అందించినట్లు అమెరికా అధికారులు భావిస్తున్నారు.2008లో జరిగిన ముంబై ఉగ్రదాడులు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ దాడులలో రాణా ఒక ముఖ్యమైన మధ్యవర్తిగా పనిచేసినట్లు ఆధారాలు సూచిస్తున్నాయి. హెడ్లీతో కలిసి, రాణా దాడులకు సంబంధించిన ప్రణాళికలో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అతను హెడ్లీకి ఆర్థిక మరియు లాజిస్టిక్ సహాయం అందించినట్లు నివేదికలు తెలిపాయి.రాణా 2009లో అమెరికాలో అరెస్టయ్యాడు. అతనిపై ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన ఆరోపణలు నమోదయ్యాయి. అతని విచారణ ప్రక్రియలో అనేక మలుపులు తిరిగాయి. రాణా విచారణలో సహకరిస్తే, అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌ల గురించి కీలక సమాచారం బయటకు రావచ్చు. లష్కర్-ఏ-తోయిబా, ఇతర ఉగ్రవాద సంస్థలతో అతని సంబంధాలు, మరియు వారి ఆర్థిక వనరుల గురించి సమాచారం అందించే అవకాశం ఉంది. . అయితే, రాణా సహకరిస్తాడా లేదా అనేది ఇంకా అనిశ్చితంగా ఉంది.తహవ్వుర్ రాణా కేసు అంతర్జాతీయ ఉగ్రవాద యుద్ధంలో ఒక కీలక అధ్యాయం. అతను బయటపెట్టగల సమాచారం ఉగ్రవాద నెట్‌వర్క్‌లను ఛేదించడంలో సహాయపడవచ్చు. రాణా కేసు పురోగతిని ప్రపంచవ్యాప్తంగా భద్రతా నిపుణులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ కేసు భవిష్యత్తులో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

## బస్సును అడ్డుకున్న ఏనుగులు.

**చిత్తూరు జూన్ 10, ( వెలుతురు)**

పులిచెర్ల మండలం కల్లూరు పరిసర ప్రాంతాల్లో ఏనుగుల గుంపు హల్చల్ చేసింది. మూడు రోజుల నుంచి ఏనుగుల గుంపు తిష్టవేసింది. మామిడి చెట్లను ధ్వంసం చేసింది. మంగళవారం ఈరోజు వేకువ జామున కల్లూరు వద్ద బస్సును ఏనుగుల గుంపు అడ్డుకుంది. ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. ఏనుగులు సంచరించే ప్రాంతాల్లోకి వెళ్లవద్దని సూచించారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టల్, పాఠశాల నిర్వహణ మెరుగుగా చురుకుగా ఉండాలి.

### నాణ్యమైన విద్యతో పాటు మంచి ఆహారం, వ్యాయామాలు ఉండాలి.

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.





**మెదక్ వెలుతురు న్యూస్ జూన్ 10:**

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వివిధ సంక్షేమ హాస్టల్స్ , కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత మెరుగ్గా సమర్థవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు వివిధ సంక్షేమ హాస్టల్స్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తో 2025-26 సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సమర్థ నిర్వహణకు కలెక్టర్ తగు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మరింత మెరుగ్గా నిర్వహణ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్ స్థాయిలో ఆకస్మిక సందర్శించినప్పుడు సంక్షేమ హాస్టల్ నిర్వాహకులు విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందిస్తూ పరిశుభ్రమైన ఆహారం అందించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల నిర్వహణ పటిష్ట కార్యాచరణ ద్వారా అవగాహన సదస్సులో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి విద్యాసంస్థల్లో టీచింగ్ నాన్ టీచింగ్, ఉపాధ్యాయులు, కుక్, కమాటీలతో సమావేశాలు నిర్వహించుకుని చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో బుష్ క్లియరెన్స్ చేపట్టాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత తో పాటు తప్పనిసరిగా లైట్స్ ఉండాలని, విద్యార్థులతో ఎవరు కూడా ఇతర పనులు చేయించవద్దని, నాణ్యమైన గుణాత్మక విద్య, అందించడంతో పాటు మానసిక శారీరక, దృఢత్వానికి ఆసక్తికరమైన క్రీడలు మీద విద్యార్థినీ విద్యార్థులు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సురక్షితమైన ఆహారాన్ని సిద్ధం చేయడానికి, కుక్, కమాటీలు, వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తప్పనిసరిగా మాస్కు ధరించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడంతోపాటు వంటగది పరిశుభ్రత అనేది వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి చాలా ముఖ్యం. అని తెలిపారు వంటగది ఉపరితలాలు మరియు పనిముట్లను శుభ్రపరచడం, ఆహారాన్ని సరిగ్గా నిల్వ చేయడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. వంట చేసే సిబ్బందికి తప్పనిసరిగా టీ హబ్ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తద్వారా వారి హెల్త్ ప్రాబ్లమ్స్ ముందే గుర్తించవచ్చు అన్నారు. కూరగాయ నిల్వలు వంట ఉండే సామాగ్రి భద్రపరిచి విధానం, స్టోర్ రూమ్ పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు.

కాలం చెల్లిన వంట వండే నిత్యవసర వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని తెలిపారు. స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులు ఒక్కసారి ఓపెన్ చేసి వాడి భద్రపరిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వంట వండటం వండిన తదుపరి ఆహార నాణ్యతలను టేస్ట్ చేయడం అనేది ఫుడ్ కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార నాణ్యతల కు సంబంధించి రిజిస్టర్ పెట్టుకుని రిజిస్టర్లో ఏ రోజుకు ఆరోజు ఫుడ్ టెస్టింగ్ చేసిన వారి పేర్లు సంతకాలతో పాటు నమోదు చేయాలన్నారు. రుచి శుచికరమైన ఆహారం మాత్రమే విద్యార్థినీ విద్యార్థులకు అందించాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండడంతోపాటు చదువులతో ఆసక్తి కనబరుస్తారని తెలిపారు పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించినప్పుడు వారితో సమన్వయంగా మెలగాలని ప్రభుత్వ విద్యా బోధనపై పిల్లల సత్ప్రవర్తన పై ప్రభుత్వ విద్యాసంస్థల వసతులుచర్చించుకొని, తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ కేజీబీవీలు, లలో సీసీటీవీల కెమెరాల అమరిక పూర్తయిందని పటిష్ట పర్యవేక్షణకు కలెక్టరేట్ కార్యాలయం ద్వారా మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం మెరుగుపరచుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించి ఏ ఒక్క సంఘటన జరగటానికి వీలులేదని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వహించేటప్పుడు సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి ఇటువంటి సంఘటనలు జరగడానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా అనుకోని సంఘటన సంభవించినప్పుడు వెంటనే డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి కి తెలియపరచి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సమయం ఇప్పుడే ప్రారంభమైందని 2025 -26 సంవత్సరంలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తూ పాస్ పర్సంటేజీలో గతంలో కంటే భిన్నంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ఈసారి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా విద్యార్థినీ విద్యార్థులను కేటగిరి వారీలుగా విభజించి సబ్జెక్టులలో వెనుకబడిన వారిని నైపుణ్యత గల అభ్యసన ద్వారా ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఆర్ బి ఎస్ కే క్లీనింగ్ వైద్య పరీక్షలు పిల్లలందరికీ చేయించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు పటిష్ట ప్రణాళికతో నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి.ఇ.ఓ రాధా కిషన్ ,గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్,మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ప్రభుత్వ సంస్థల ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్లకు భయపడుతున్నారా

**హైదరాబాద్, జూన్ 10, ( వెలుతురు)**

ప్రభుత్వం సమర్థంగా నడవాలంటే వ్యవస్థల్లో సమర్థులైన వారు ఉండాలి. ముఖ్యంగా మంత్రివర్గం పూర్తి స్థాయిలో ఉండటంతో పాటు వారంతా యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాల్సి ఉంది. లేకపోతే పాలనపై ప్రభావం పడుతుంది. పూర్తి స్థాయి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోకపోతే రాజకీయంగానూ విమర్శలు వస్తాయి. ముఖ్యమంత్రిగా పట్టు లేదని.. అందుకే మంత్రి పదవుల్నీ ఇవ్వలేకపోతున్నారని అంటారు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురవుతోంది. తెలంగాణ కేబినెట్‌లో మొత్తం పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. వీరిలో పన్నెండు మంది మాత్రం ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఏడాదిన్నర కిందట ప్రమాణ స్వీకారం చేశారు. మరో ఆరు స్థానాలను ఖాళీగా ఉంచారు. వాటిని చూపించి ఎంపీ ఎన్నికల్లో ఆశావహుల్ని పరుగులు పెట్టించాలని అనుకున్నారు. అనుకున్నట్లుగా పెట్టించారు. కానీ ఫలితం ఎనిమిది సీట్ల వద్దనే ఆగిపోయింది. ఈ ఎఫెక్ట్ తో పాటు.. మంత్రి పదవుల రేసు తీవ్రంగా ఉండటంతో ఇప్పటి వరకూ భర్తీ చేయలేకపోయారు. రెడ్డి సామాజికవర్గంలో పోటీ ఊహించనంతగా ఉంది. ఎవరికి ఇచ్చినా మరొకరు తిరుగుబాటు చేస్తారన్న భయంతో మూడు పదవుల్ని ఖాళీగా ఉంచి మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సీఎం ప్రధాన విధి. తీయతే ఇప్పటి వరకూ హెూం, హెూంశాఖ వంటి ప్రధాన శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. పేరుకు ముఖ్యమంత్రి చూస్తారు కానీ ఆయనకు అంత తీరిక ఉండదు. మంత్రుల్లేని శాఖలన్నమాట. అలాంటి కీలకమైన శాఖలకూ మంత్రులు లేకపోవడం సీఎం విధి నిర్వహణలో సమస్యలు తెచ్చి పెడుతుంది. అందుకే పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం సీఎం వైఫల్యమేనంటున్నారు. పొరుగున ఉన్న కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నా.. మొత్తం మంత్రి వర్గాన్ని సిద్ధరామయ్య ఏర్పాటు చేసుకున్నారని కొంత మంది గుర్తు చేస్తున్నారు.

మంత్రి పదవుల కోసం పోటీ అనేది సహజంగానే ఉంటుంది. కేబినెట్ మంత్రులపై కసరత్తు జరిగినప్పుడు కేవలం ఒక్కటి మాత్రమే ఖాళీగా ఉంచి ఐదు పదవుల్ని భర్తీ చేయాలనుకున్నారని.. వివాదాస్పదమైన ఒకరిద్దరు మంత్రుల్ని తప్పించి.. కొత్త వారికి చాన్సివ్వాలనుకున్నారన్న ప్రచారం జరిగింది. కానీ అలాంటి పరిస్థితులు కనిపించలేదు. తీవ్రంగా మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్న వారికి చాన్స్ దక్కలేదు. అదే



సమయంలో ఉమ్మడి జిల్లాల్లో కొన్ని జిల్లాలకు మూడు పదవులు దక్కాయి కానీ.. గ్రేటర్, నిజామాబాద్ వంటి ప్రాంతాలకు ఒక్క పదవి కూడా లేదు. ఇలా సమీకరణాలను చూసుకోలేకపోవడం.. పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం రేవంత్ రెడ్డికి సమస్యగా మారింది. ఆయన పాలనపై , పార్టీపై, ప్రభుత్వంప పట్టు సాధించలేదనడానికి నిదర్శనమని అంటున్నారు.

### కలిసొచ్చిన సామాజిక వర్గాలు

తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిని తెలంగాణ మంత్రి పదవులు వరించాయి. సామాజిక సమీకరణాలు, ఆయా ప్రాంతాలకు ప్రాతినిధ్యం ఇలా అనే విషయాలు పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానం కొత్తగా ముగ్గురికి తెలంగాణ క్యాబినెట్లో చోటు కల్పించింది. తాజాగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సర్పంచ్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే అయి.. తొలి ప్రయత్నంలోనే రాష్ట్ర మంత్రి అయ్యారు.తెలంగాణలో 119 నియోజకవర్గాలు, ఒక గవర్నర్ నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేతో కలిపి 120 స్థానాలు ఉన్నాయి. రాష్ట్ర కేబినెట్ లో మొత్తం 18 మందికి చోటు కల్పించవచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. తాజాగా కేబినెట్ విస్తరణలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరిని మంత్రి పదవి వరించింది. బీసీల్లో మొత్తం 7 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండగా, అత్యధిక జనాభా, ప్రాబల్యం ఉన్న సామాజికవర్గం కావడంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి తెలంగాణ కేబినెట్ బెర్త్

### ఆందోళనలకు దిగుతున్న సీనియర్లు

భోధన్ శాసనసభ్యుడిగా ఉన్న సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉన్నారు. సుదర్శన్ రెడ్డిని మంత్రిని చేయడానికి రేవంత్ రెడ్డి అనేక సందర్భాలలో హస్తిన వెళ్లిపోయారు. గట్టిగా సిఫారసు కూడా చేశారు. అయినప్పటికీ అధిష్టానం రేవంత్ రెడ్డి మాట పట్టించుకోనట్టు తెలుస్తోంది. సుదర్శన్ రెడ్డిని పక్కనపెట్టి.. సామాజిక సమతూకంతో బీసీ, ఎస్సీ లకు మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించి.. దానిని అమలులో పెట్టినట్టు తెలుస్తోంది. వాస్తవంగా ఈ పరిణామం సుదర్శన్ రెడ్డి ఇలాంటి వారికి మింగుడు పడడం లేదని ఆయన వర్గీయులు అంటున్నారు. అందువల్లే మంగళవారం బోధన్ బందుకు వారు పిలుపునిచ్చారు. అయితే ఈ బంద్ ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది చూడాలి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి అనేక సందర్భాలలో మంత్రి పదవులు ఆశించి భంగపడిన సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి వంటి వారితో చర్చలు జరిపారు. భవిష్యత్తులో జరిగే విస్తరణలో ప్రాధాన్యం కల్పిస్తామని మాట ఇచ్చారు. ఆ సమయంలో వారు మీనాక్షి మాట విన్నప్పటికీ.. ఆ తర్వాత మళ్లీ అలకపాన్పు ఎక్కారు.ఇక మల్ రెడ్డి మంత్రి పదవి రాకపోవడంతో కీలక వ్యాఖ్యలు చేశారు.. క్షేత్రస్థాయిలో పార్టీకి పట్టు తగ్గిపోతోందని.. వాస్తవంగా ఏం జరుగుతుందో తెలుసుకునే బాధ్యతను అధిష్టానం చేయలేకపోతుందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఒక రకంగా రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.. అయితే ఆయన వేరే దారి చూసుకుంటారా? లేక మలి దశ విస్తరణలో మంత్రి పదవి దక్కించుకుంటారా అనేది చూడాల్సి ఉంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా అధిష్టానం పై ఆగ్రహంగా ఉన్నారు. మంత్రి పదవి వస్తుందని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నారు. ఢిల్లీ పెద్దలతో కూడా సంప్రదింపులు జరిపారు. శుభవార్త వస్తుంది అనుకుంటున్న తరుణంలో ఊహించని విధంగా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో అధిష్టానం పై ఆయన ఒక రకమైన అసంతృప్తి భావనతో ఉన్నారు. తనను అధిష్టానం మంత్రి పదవికి పరిగణలోకి తీసుకోకపోవడం పట్ల తన అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మంత్రి పదవులు లభించిన వారు మాత్రం ఆనందంగా ఉన్నారు. తమ అనుచరులతో సంబరాలు జరుపుకుంటు న్నారు.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.. ఇప్పటికే ఓ కీలక నాయకుడు ఢిల్లీ వెళ్ళిపోయారు.

## పాఠశాల ప్రహారీ కోసం దేశం కార్యకర్త మౌన పోరాటం

**మండపేట జూన్ 10, ( వెలుతురు)**

విద్యార్థుల క్షేమం కోసం మండలంలోని కేశవరంకు చెందిన సామాజిక కార్యకర్త, టీడీపీ కార్యకర్త వల్లూరి శ్రీవాణి గత 53 రోజులుగా మౌన దీక్ష చేపట్టి శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తున్నారు. తన వ్యక్తిగత ప్రయోజనం కోసం కాకుండా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహారీ గోడ నిర్మాణం కావాలన్నదే ఆమె ప్రధాన లక్ష్యంతో పోరాటానికి దిగారు. ఉదయం స్కూల్ మొదలయ్యే సమయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు, స్కూల్ గేటు వద్ద చాప వేసుకొని ఒంటరిగా కూర్చుని శ్రీవాణి దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నిరసన చుట్టు పక్కల ప్రాంతాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులే కాదు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా ఆమె దీక్షకు మద్దతు తెలుపుతున్నారు. 60 ఏళ్ల చరిత్ర కలిగిన ఆ పాఠశాలకు ఇప్పటికీ ప్రహారీ లేకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు గ్రామానికి అనేక హామీలు ఇచ్చినా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అవన్నీ మరిచిపోయారని ఆరోపించారు. తాను టీడీపీ కార్యకర్తగా చాలా సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని తెలిపారు. అమరావతి రైతుల కోసం 200 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పుడు అన్నవరం వరకు పాదయాత్ర చేసిన ఏకైక మహిళ తానేనని చెప్పారు. తాను పార్టీ పరంగా ఉన్నా, గ్రామాభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. 53 రోజులుగా దీక్ష చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే గానీ, అధికారులు గానీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. దీంతో విద్యార్థులు, గ్రామస్తులు అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు ప్రహారీ గోడ నిర్మాణం జరిగే వరకు తన పోరాటం ఆగదని శ్రీవాణి స్పష్టం చేశారు.


# రాజకీయాల్లోకి జూనియర్...



**విజయవాడ, జూన్ 10, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు లభిస్తుందని, అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు కేకే సంస్థకు చెందిన సర్వే తెలిపింది. అంతే కాకుండా జూనియర్ ఎన్టీఆర్ కు పద్దెనిమిదేళ్లకు పైబడిన వారు మాత్రమే కాకుండా 42 ఏళ్లకు పైబడిన వారు కూడా రాజకీయాల్లోకి వస్తే మద్దతు తెలుపుతామని చెబుతున్నారని ఆ సంస్థ సర్వే లో వెల్లడయినట్లు కేకే సంస్థకు చెందిన కిరణ్ కోటేటి తెలిపారు. 2009 ఎన్నికల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి రాకపోయినా ఆయన ను కావాలనుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఒకింత ఆశ్చర్యకరమేనని చెప్పాలి. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై చర్చ జరుగుతుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ పార్టీకి మద్దతుదారుగా లేరు. తన తాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఉన్నానంటూ పలు మార్లు ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఎందులోకి వస్తారు? తెలుగుదేశం పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్ రాజకీయ తెరపై మెరిసే అవకాశం లేదన్నది మాత్రం వాస్తవమని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# ప్రాణం తీస్తున్న ఈత సరదా...



**రాజమండ్రి, జూన్ 10, ( వెలుతురు)**

ఈత సరదా చిన్నారుల ఉసురు తీస్తోంది. అడుతూపాడుతూ వేసవిలో సరదాగా గడిపేందుకు చిన్నారులు ఉత్సాహంగా చెరువులు, కుంటల్లో దిగి మృత్యువాత పడుతున్నారు. బంగారు భవిష్యత్ నీటిపాలు చేస్తున్న ఈ ఘటనలు వారి కుటుంబాలలో అంతులేని విషాదాన్ని నింపుతున్నాయి. గత 20రోజుల్లో జరిగిన మూడు ప్రమాదాలు కలచివేస్తున్నారు. వేర్వేరు ఘటనల్లో 17 మంది చనిపోవడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.నిన్నటికి నిన్న గోదావరిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఆరుగురు జల సమాధి అయ్యారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు నిర్విరామంగా శ్రమించి వారి మృతదేహాలను వెలికి తీశారు. సరదా కోసం వెళ్లి విగతజీవులుగా మారిన వారిని చూసి, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్లి ఇంట్లో ఊహించని విషాదం జరగడంతో రెండు గ్రామాల్లో రోదనలు మిన్నంటాయి.విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఆ వేడుక కోసం వచ్చిన బంధువుల పిల్లలు మేడిగడ్డ బ్యారేజ్ చూడ్డానికి వెళ్లారు. సరదాగా కాసేపు ఈత కొడదామంటూ అందులోకి దిగారు ఇక గోదావరి లోతు గుర్తించని చిన్నారులు అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఇక కొన్ని గంటలపాటు శ్రమించిన ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వాళ్ల మృతదేహాలను వెలికితీసింది.ఏపీలోని అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి దారుణమే చోటుచేసుకుంది. అరకులోయ ఏజెన్సీలోని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతిచెందారు. సరదాగా స్నేహితులతో గడిపేందుకు వెళ్లి మృత్యువాత పడ్డారు. దీంతో కుటుంబ సభ్యుల రోధన వర్ణణాతీతం.మొన్నామధ్య కోనసీమ జిల్లా ముమ్మిడివరంలోనూ పెను విషాదం జరిగింది. గోదావరిలో ఈతకు వెళ్లి ఎనిమిది మంది చనిపోయింది. వాళ్లు కూడా ఓ ఫంక్షన్‌కి వెళ్లి అట్నుంచి సరాదాగా ఫ్రెండ్స్‌తో ఈతకు వెళ్లారు. నీళ్లలోకి దిగి ఆడుకుండా లోతు గుర్తించలేకపోయారు. ఒకరిని, మరొకరు కాపాడే ప్రయత్నంలో ఎనిమిది మంది చనిపోయారు.ఈ వరుస ప్రమాదాలు ప్రభుత్వాలను ప్రశ్నించేలా చేస్తున్నాయి. ప్రమాదం జరిగితే హడావుడి చేసే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తర్వాత ఎందుకు పట్టించుకోవట్లేదన్న విమర్శలు వెల్లివెత్తున్నాయి. బోర్డులను ప్రదర్శించడం, తగిన హెచ్చరికలు జారీచేయడంలాంటి లేకపోవడం ఆగ్రహం తెప్పిస్తోంది. కనీసం వేసవిలోనైనా కొంతమేర ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొంతవరకు చిన్నారులను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు.

# జగన్ అదే తప్పు... మళ్లీ..మళ్లీ చేస్తున్నారా

**విజయవాడ, జూన్ 10, ( వెలుతురు)**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.... అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు.



అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదాజగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చె పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

# తగ్గేదెలా అంటున్న రెడ్డమ్మలు

**కర్నూలు, జూన్ 10, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో చెబుతున్న మాటలను కూడా ఎమ్మెల్యేలు లెక్క పెట్టడం లేదు. ఎమ్మెల్యేలు పనితీరును మెరుగుపర్చుకోకపోతే వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోతారని ఆయన చేసిన హెచ్చరికలు మామూలుగా చేసినవి కావు. ఆయన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితం నేర్పిన పాఠాలను అనుసరించి ఆయన ఆ వ్యాఖ్యలు చేసి ఉంటారు. కానీ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం అస్సలు మాట వినడం లేదు. తామే అన్నింటికీ అతీతులమని వారు నమ్ముతున్నారు. ముఖ్యంగా మహిళ ఎమ్మెల్యేలు కూడా అత్యధిక మంది ఎక్కువగా తమ తమ నియోజకవర్గాల్లో ఇటువంటి విమర్శలను ఎదుర్కొంటున్నారు.. అన్నీ మారుతాయి కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలే... 2024లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో దాదాపు ఎనభై ఎనిమిది మంది కొత్తవారు శాసనసభకు ఎన్నికయ్యారు. వీరిలో అత్యధిక మంది అతి చేస్తున్నారని చంద్రబాబుకు నివేదికలు అందుతున్నాయి. అందులోనూ తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారు నియోజకవర్గంలో చీమ చిటుక్కుమన్నా తమకు తెలియాల్సిందేనని అంటున్నారు. తాము చెప్పిన వారికి, సూచించిన వారికి మాత్రమే పదవులు, కాంట్రాక్టులు ఇవ్వాలంటూ అధికారులపై చిర్రుబుర్రులాడుతున్నారు. అంతటితో ఆగకుండా తమకు అడ్డం వచ్చిన వారిని అవసరమైతే పార్టీ పదవుల నుంచి తప్పించడానికి కూడా సిద్ధమవుతున్నారు. ప్రత్యర్థి పార్టీలు, తమకు గత ఎన్నికల్లో వ్యతిరేకంగా చేసిన వారిని కూడా మంచి చేసుకుని తర్వాత ఎన్నికలకు సిద్ధమవ్వాల్సిన వీరు




సొంత పార్టీ నేతలను దూరం చేసుకుంటున్నారు. నా నియోజకవర్గం.. నా ఇష్టం అంటూ చెలరేగిపోతున్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిపై కూడా ఇలాంటి నివేదికలే అందాయి. క్యాడర్ ను పట్టించుకోకపోవడం, అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలని హుకుం జారీ చేయడం, పార్టీ నేతలను కూడా లెక్క చేయకపోవడం వంటివి కడప రెడ్డమ్మపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహంగా ఉన్నారు. మరోసారి కడప టిక్కెట్ మాధవి రెడ్డికి ఇస్తే తాము పరోక్షంగా అయినా ఓడిస్తామని తెలుగుదేశం పార్టీ నేతలే శపథాలు చేస్తున్నారంటే ఏ స్థాయిలో మాధవి రెడ్డి వ్యవహారశైలి ఉందో అర్థం చేసుకోవచ్చు. కడప నగర టీడీపీ అధ్యక్షుడు శివకొండారెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిని ఆమె చేరదీయడం కూడా విమర్శలకు దారి తీసింది. మాధవి రెడ్డి మాటలు, తీరు సొంత పార్టీ నేతలనే ఇబ్బంది పెడుతున్నాయి. మహానాడు సక్సెస్ వెనక తామున్నామన్న ధీమాతో మాధవి రెడ్డి మరింతగా రెచ్చిపోతున్నారని టీడీపీ నేతలే చెబుతున్నారు. చంద్రబాబు దృష్టిలో మాధవి రెడ్డి పడ్డారని, ఏపీలో కేబినెట్ విస్తరణ జరిగితే మధవి రెడ్డికి బెర్త్ ఖాయమని ఆమె అనుచరులు ప్రచారం చేస్తున్నారు. ఇక ఆళ్లగడ్డలో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన భూమా అఖిలప్రియ కూడా నిత్యం వివాదాల్లో చిక్కుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2014లో ఏకగ్రీవంగా గెలిచిన అఖిల ప్రియ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2024లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తాను చెప్పినట్లే నడుచుకోవాలని ఆమె ఆదేశాలు జారీ చేయడంతో పాటు తాను సూచించిన వారికే పదవులు ఇవ్వాలంటున్నారు. హైకమాండ్ వద్ద పైరవీలు చేసుకుని పదవులు తెచ్చుకున్న వారిని ఆళ్లగడ్డ లో కాలు మోపనివ్వబోనీయమని కూడా అఖిలప్రియ చేసిన హెచ్చరికలు పార్టీనే ఇబ్బందులు పెడుతున్నాయి. మరొక వైపు ఆళ్లగడ్డలో చికెన్ దుకాణాల నుంచి ఆమె అనుచరులు అక్రమంగా వసూళ్లకు దిగడం కూడా విమర్శలకు తావిస్తుంది. ఇక అఖిలప్రియకు సొంత బంధువులందరూ దూరం కావడంతో పాటు పార్టీ నేతలను కూడా డోన్ట్ కేర్ గా వ్యవహరిస్తుండటంతో ఇప్పుడు అఖిలప్రియకు క్యాడర్ నుంచి కూడా కొంత ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

# శభాష్ మాధవీలత...

**ఒంగోలు, జూన్ 10, ( వెలుతురు)**

కాశ్మీరాన్ని భారత దేశంతో కలపాలనే శతాబ్దాల కల సాకారమైంది. చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. ఎప్పుడో 132 ఏళ్లకు పూర్వం ఆనాటి రాజరిక పాలకులు కన్న కలను ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వం సాకారం చేసింది.జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెన ఒక సాకేతిక అద్భుతం. భారత రైల్వే చరిత్రలో ఇదొక మైలురాయి. అంతే కాదు ప్రపంచం ఎదుట మనం భారతీయులం తలెత్తుకుని నిలిచేలా చేసిన మరో సాంకేతిక అద్భుతం చీనాబ్ వంతెన నిర్మాణం.అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సంక్లిష్టతలు ఉన్న శివాలిక్ పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ చీనాబ్ నదిపై ఈ వంతెనను నిర్మించారు. వంతెన అంటే వంతెన కాదు.. అదొక ఇంగినీరింగ్ అద్భుతం.. చీనాబ్ నదీగర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన చీనాబ్ వంతెన, ప్రపంచ పర్యాటక వింతల్లో ఒకటిగా పేర్కొనే పారిస్‌లోని ఐఫిల్ టవర్ ను తలదన్నేలా నిర్మితమైన మహాద్భుతం. అవును ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో చీనాబ్ వంతెన నిర్మాణం అయింది.ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పుకోలేనన్ని వింతలు, విశేషాల సమాహారం చీనాబ్ బ్రిడ్జి. ఈ ఆలోచన సాకారం కావడానికి ఏకంగా 132 ఏళ్లు పట్టింది. 1,315 మీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి ఇంతకాలం పట్టిందంటేనే అది ఎంతటి కష్ట సాధ్యమైన కార్యమో వేరే చెప్పనక్కర లేదు. అంతే కాదు ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగల సామర్థ్యం మనకు ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన మహాద్భుతం.నిజానికి.. ఇది ఈనాటి ఆలోచన కాదు. దేశ విభజనకు ముందు అప్పటి కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లైన్ నిర్మాణం కోసం తొలి అడుగు వేస్తే.. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలకుల కాలంలో.. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మొదలు మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు, రాజా హరిసింగ్ కలను సాకారం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు,, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రూ. 50 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేశారు. కానీ, అది అమలు కాలేదు. ఇప్పుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ. 43,800 కోట్ల వ్యయంతో రాజా హరిసింగ్ కలను సాకారం చేసింది. ఆ రోజున.. ఆ మార్గంలో స్టీమ్ ఇంజిన్ రైలు చాలని అనుకుంటే, ఈ రోజున అదే మార్గంలో వందే




భారత్ రైలు పరు గులు తీస్తోంది.ప్రదాని నరేంద్ర మోదీ మొదలు మన దాకా.. అందరం సగౌరవంగా తలెత్తుకుని నిలిచామంటే.. అసాధ్యాలను సుసాధ్యం చేసి.. ఇంతటి మహాద్భుతాన్ని మన ముందు నిలబెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. సాకేతిక సాంకేతిక విజ్ఞానాన్ని వడపోసిన మేధా యోధుల మొదలు, రాళ్లెత్తిన కూలీల వరకూ.. ఎందరో.. ఎందరెందరో ఉన్నారు. అలాంటి వారిలో జి. మాధవీలత ఒకరు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాక్ ఇంజనీరింగ్ నిపుణురాలు. మాధవిలత ఈ ప్రాజెక్టుపై జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా 17 సంవత్సరాలు పని చేశారు. నిర్మాణం సవాళ్లతో నిండిపోయింది, అయినా ఆమె, తమ బృందంతో కలిసి వీచే ఎదురు గాలులను సవాలుగా తీసుకుని ఎదురు నిలిచి, డిజైన్ యాజ్ యు గో విధా నంలో,ప్రపంచాన్ని అబ్బురపరిచే, ఇంజనీరింగ్ అదుతాన్ని ఆవిష్కరించారు.. చీనాబ్ వంతెన ప్రణాళిక 2005 లో ప్రారంభమైంది, 2022 లో ట్రయల్ రన్ పూర్తయింది. నిజానికి.. ఈ ప్రాజెక్ట్ పుర్తయిందంటే.. అందుకు, ప్రధాన కారణం మాధవీలత. కొండలు గుట్టలను పిండి చేస్తూ.. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ.. అధ్బుత నిర్మాణాలతో ముందుకు సాగిన మాధవీలత.. 17 ఏళ్ల చారిత్రక చీనాబ్ నిర్మాణ ప్రయణాన్ని మాటల్లో వర్ణించడం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకే.. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. చీనాబ్ వంతెన వంటి సివిల్ ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణం, ప్రణాళిక రూపకల్పనతో మొదలైన తొలి అడుగు నుంచే సవాళ్ళను ఎదుర్కొంది. ప్రతి అడుగులోనూ అవరోధాలు ఎదురయ్యాయి. ముదుకు సాగే కొద్దీ, భౌగోళిక పరిస్థితిలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్ళను ముందుంచాయి. నిరంతరం మారుతున్న భౌగోళిక, భూసాంకేతిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుంటే.. ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ఆధారంగా, ముందుగా నిర్ణయించిన పరిష్కారాలతో బలమైన డిజైన్ రూపొందించడం అసాధ్యంగా మారిందని ఆమె ఇటీవల ఒక పత్రికలో రాసిన వ్యాసంలో, వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో పేర్కొన్నారు. అందుకే.. డిజైన్ యాజ్ యు గో విధానం ఎంచుకుని ముందుకు సాగినట్లు చెప్పారు. డిజైన్ యాజ్ యు గో విధానం అవలబించడం వల్లనే నిర్మాణం పూర్తయిందని వివరించారు. నిటారుగా నిలిచిన ఎత్తైన రాతి కొండులు, ఏటవాలుగా నేలకు వాలిన పర్వత శ్రేణులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులను సాగించడం, ముఖ్యంగా స్థంభాల పునాదులు నిర్మించడం ఒక ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు. అయితే.. దృఢ చిత్తంతో ముందుకుసాగి అసాధ్యాలను సుసాధ్యం చేశామని మాధవీ లత చెప్పారు. నిజానికి.. చీనాబ్ వంతెన సాకారం చేయడంలో.. మెయిన్ పిల్లర్ పాత్రను పోషించిన మాధవీలతతో పాటుగా మరెందరో చేసిన కృషి అసాధారణం, అత్యద్భుతం. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, JNTU నుంచి B.Tech, NIT వరంగల్ నుంచి M.Tech (గోల్డ్ మెడల్), IIT మద్రాస్ నుంచి Ph.D (2000) పూర్తి చేశారు. 2003 నుంచి IIScలో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ STEAMలో చోటు దక్కించుకున్నారు.ప్రస్తుతం బెంగళూరు లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. IIScలో మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.అందుకే.. ప్రదాని మోదీ.. ఈ అద్భుత సృష్టిలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున అభినందించారు. ముఖ్యంగా.. ప్రధాని మోదీ చీనాబ్ వంతెనను ప్రారంభించిన వెంటనే మాధవీ లతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, చీనాబ్ వంతెన నిర్మాణంలో మాధవిలత, ఆమె బృందం చేసిన కృషికి దేశం మొత్తం గర్విస్తోందని అన్నారు. ప్రధాని సహా పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న మాధవీలత అనేక పురస్కారాలను అందుకున్నారు. మాధవీలత ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమెకు సహజంగానే, దేశం సెల్యూట్ చేస్తోంది

# చిన్నారుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు

## బసవతారకం ఆస్పత్రిలో కేక్ కట్ చేసిన బాలకృష్ణ

ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది, చిన్నారుల సమక్షంలో బాలకృష్ణ కేక్ కట్ చేశారు. చిన్నారులకు ఈ సందర్భంగా ఆయన బహుమతులను అందజేశారు. ఎన్టీఆర్ దంపతుల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు కేవలం ఒక నంబర్ మాత్రమేన్నారు. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తానని అన్నారు. నా దృష్టిలో నంబర్ పెద్ద విషయం కాదు. నా వయసు అందరికీ తెలిసిందే. తల్లిదండ్రుల దీవెనలతో 64 ఏళ్లు పూర్తి చేసుకున్నా. మా నాన్న కోరిక మేరకు ఒకసారి మెడిసిన్ ఎంట్రెన్స్ రాశాను. మెడిసిన్ చదవలేదు కానీ.. సినిమాల్లో డాక్టర్ పాత్రలు చేశాను. 15 ఏళ్ల క్రితం బసవతారకం ఆసుపత్రికి ఛైర్మన్ అయ్యాను. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించేలా కృషి చేస్తున్నాం. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తాను. నాకు చాలా పొగరని అందరూ అనుకుంటారు.. అవును నన్ను చూసుకొనే నాకు పొగరు. బిరుదులకు నేను అలంకారమేమో గానీ.. బిరుదులు నాకు అలంకారం కాదు. బిరుదులు వస్తుంటాయి.. కానీ మన పని మనం చేసుకుంటూ పోవాలని బాలకృష్ణ అన్నారు. ఇకపోతే బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు విషెస్ తెలిపారు. అభిమానుల కోసం పుట్టినరోజు కానుకగా ఆయన నటిస్తోన్న 'అఖండ 2' నుంచి పవర్‌ఫుల్ టీజర్‌ను చిత్రబృందం పంచుకుంది. ప్రస్తుతం అది భారీ వ్యూస్‌తో సోషల్ మీడియాలో –ట్రెండింగ్‌లో ఉంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.




# తిరమలలో బాలయ్య అభిమానుల సందడి

### 650 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు

నేడు నటసింహం, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా అభిమానులు తిరుమలలో బాలయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. బాలయ్య బర్త్ డే కావడంతో అభిమానులు పండుగలా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తిరుమలలోని అఖిలాండం వద్ద బాలయ్య పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి. శ్రీధర్ వర్మ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 650 కొబ్బరికాయలు పగలగొట్టి, 6.5 కిలోల కర్పూరంతో భారీ హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ.. 'బాలయ్య సినిమాలతో పాటు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు అద్భుత వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని తిరుమల వెంకన్నను ప్రార్థిస్తున్నాము' అని తెలిపారు. ఈ వేడుకల్లో రుపేష్ వర్మ, సుబ్బు ఇతర ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. బాలయ్య జన్మదినం సందర్భంగా భక్తి, ఉత్సాహం, జోష్‌తో నిండిన ఈ ఈవెంట్ తిరుమలలో హైలైట్‌గా నిలిచింది. బాలకృష్ణ అభిమానులకు ఈ వేడుకలు పండగలా మారాయి.

# కుబేరకు దేవిశ్రీప్రసాద్ టెన్షన్

### పెండింగ్‌లో రీ రికార్డింగ్ పనులు

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర అనే సినిమా ప్రేక్షలు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ధనుష్ హీరోగా, నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో రష్మిక మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ దాదాపు ఏడాదిన్నర క్రితం మొదలైంది. సినిమా అనౌన్స్‌మెంట్ అయితే మూడేళ్ల క్రితమే వచ్చింది. ఎట్టకేలకు ఈ సినిమా ఈ నెల 20వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అమెజాన్ ప్రైమ్‌తో ఉన్న అగ్రిమెంట్స్ కారణంగా ఆ విడుదల తేదీని మార్చలేని పరిస్థితి. అయితే సినిమా రిలీజ్‌కు ఇంకా పది రోజులుంది కానీ ఇంకా ఒక సాంగ్ పూర్తి కాలేదు, అలాగే సినిమా రీ–రికార్డింగ్ కూడా పూర్తి కాలేదు. ఈ విషయాన్ని స్వయంగా నిర్మాత ఏషియన్ సునీల్ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇక మరో మూడు రోజుల్లో సినిమాకు సంబంధించిన ట్రైలలర్ కట్ రిలీజ్ కావాల్సి ఉంది. ఆ తర్వాత మరో రెండు రోజులకు మరో సాంగ్ రిలీజ్ కావాల్సి ఉంది. దేవిశ్రీ ప్రసాద్ కారణంగా ఎప్పుడూ సినిమాకు లాస్ట్ మినిట్ టెన్షన్ ఏర్పడినట్లుగా సినీ వర్గాల వారు చెబుతున్నారు. శేఖర్ కమ్ముల తన టీంతో కలిసి సినిమాకు సంబంధించిన పెండింగ్ వర్క్స్ పూర్తి చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నాడు. సినిమాకు ఇప్పుడిప్పుడే కాస్త బజ్ పెరుగుతోంది. అయితే దేవిశ్రీ ప్రసాద్ తన అవుట్‌పుట్ ఇచ్చేవరకు సినిమా విషయంలో టెన్షన్ తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో సంగీత దర్శకులు రీ–రికార్డింగ్ లేట్ చేయడంతో కొన్నిసార్లు సినిమాలు వాయిదాలు వేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఈ నేపథ్యంలో దేవిశ్రీ ప్రసాద్ ఏం చేస్తాడో చూడాలి.




# విజయ్ దేవరకొండ కింగ్‌డమ్‌కు విఎఫ్‌ఎక్స్ ఎఫెక్ట్


### జూలైకి వాయిదా పడడం ఖాయమంటూ వార్తలు

ఇవాళ భారీ తెలుగు సినిమాలన్నీ విఎఫ్‌ఎక్స్ మీదనే ఎక్కువగా ఆధారపడి వుంటుతున్నాయి. ఆ వర్క్ కాస్తంత ఆలస్యమైనా... పోస్ట్ ప్రొడక్షన్ లో ఊహకందని జాప్యం ఏర్పడుతోంది. దాంతో సినిమాలను ముందు ప్రకటించిన తేదీకి విడుదల చేయలేని నిస్సహాయ స్థితిలోకి నిర్మాతలు జారిపోతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమా కూడా ఈ కారణంగానే వాయిదా పడింది. తాజాగా విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మూవీ మళ్లీ వాయిదా పడేలా ఉంది. ఇప్పటికే మే 30న రిలీజ్ చేస్తామని గతంలోనే ప్రకటించినా.. చివరకు జులై 4కు వాయిదా వేశారు. ఇప్పుడు మళ్లీ వాయిదా వేస్తారని తెలుస్తోంది. కింగ్ డమ్ కంటే ముందే నితిన్ నటించిన తమ్ముడు మూవీ జులై 4న రిలీజ్ డేట్ ప్రకటించింది. తమ్ముడు మూవీ ఉన్నా సరే రిలీజ్ కు ముందు డేర్ చేసింది. కానీ ఇప్పుడు వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జూన్ 12 నుంచి తప్పుకుంది. చూస్తుంటే వీరమల్లు జులై మొదటి వారంలోనే రిలీజ్ కు రెడీ అవుతున్నట్టు సమాచారం. వీరమల్లు జులై మొదటి వారంలోనే వస్తే తమ కింగ్ డమ్ మూవీని వాయిదా వేసుకుంటామని ఇప్పటికే నాగవంశీ క్లారిటీ ఇచ్చాడు. నిన్న అమేజాన్ తో ముంబైలో వీరమల్లు టీమ్ చర్చలు జరిపింది. ఆల్రెడీ అమేజాన్ వాళ్లు అడ్వాన్స్ ఇవ్వడంతో.. ఇప్పుడు త్వరగా రిలీజ్ చేయాలని ఒత్తిడి పెడుతున్నారంట. వీటన్నింటి నేపథ్యంలో వీరమల్లు జులైకే షిఫ్ట్ అయినట్టు–తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో ప్రకటన కూడా రాబోతోంది. ఎటు చూసుకున్నా కింగ్ డమ్ వాయిదా తప్పేలా లేదు. ఎందుకంటే పోటీ– నడుమ కింగ్ డమ్ ను రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీగా లేరు. సోలోగా వచ్చి ఎక్కువ వసూళ్లు రాబట్టాలని చూస్తున్నారంట. అందుకే మరోసారి వాయిదా వేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. జులై 25కు వాయిదా వేసే అవకాశం ఉంది.




# ది ఢిల్లీ ఫైల్స్' టైటిల్ బెంగాల్ ఫల్స్‌గా మార్పు


'ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి సంచలన చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి చిత్రం 'ది ఢిల్లీ ఫైల్స్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను 'ది కశ్మీర్ ఫైల్స్' నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ చిత్ర టైటిల్‌పై సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ సినిమా –టైటిల్‌ను 'ది ఢిల్లీ ఫైల్స్ నుంచి 'ది బెంగాల్ ఫైల్స్: రైట్ టు– లైఫ్ అని మార్చినట్లుగా ప్రకటించాడు. దీంతో ఈ చిత్రం ది బెంగాల్ ఫైల్స్ అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా టీజర్‌ను జూన్ 12న విడుదల చేయనున్నారు. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు–లు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం అగ్నిహోత్రి 'ఫైల్స్ు ట్రయాలజీలో మూడవ భాగం, దీనిలో 'ది తాష్కెంట్ ఫైల్స్' (2019) మరియు 'ది కశ్మీర్ ఫైల్స్' (2022) కూడా ఉన్నాయి.




# అతడి టాలెంట్ నాకు తెలుసు కాబట్టి ఇంకేమీ ఆలోచించలేదు: నాగార్జున



కింగ్ నాగార్జున, విలక్షణ నటుడు ధనుష్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న, జిమ్ షర్బ్ ప్రధాన పాత్రల్లో ప్రతిభావంతుడైన దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర'. ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. మంగళవారం ముంబైలో 'పీ పీ డుమ్ డుమ్' అనే పాటను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. ఈ కార్యక్రమంలో నాగార్జున మాట్లాడుతూ, "శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను. ఆయన నన్ను కలిసి 'కుబేర'లో ఒక పాత్ర చేయాలని అడిగినప్పుడు, ఆయన టాలెంట్ నాకు తెలుసు కాబట్టి కథ గానీ, పాత్ర గానీ ఎలా ఉంటుందని కూడా అడగలేదు. ఈ సినిమా నాకెంతో ప్రత్యేకం" అని తెలిపారు. సహనటులను ప్రశంసిస్తూ, "జిమ్ షర్బ్ అద్భుతంగా నటించాడు. నాకంటే బాగా తెలుగులో డైలాగ్స్ చెప్పాడు. ధనుష్ బ్రిలియంట్ యాక్టర్. సెట్స్‌లోకి అడుగుపెట్టగానే పాత్ర గురించే ఆలోచిస్తాడు. ఇక రష్మిక గురించి మీ అందరికీ తెలుసు. టాలెంట్‌కి ఆమె ఒక పవర్‌హౌస్. ఆమె సినిమాల కలెక్షన్లు చూస్తే మా అందరినీ దాటేసింది. ఈ సినిమాతో రష్మిక మీ అందరికీ మంచి వినోదం పంచుతుంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకు ప్రధాన బలం" అని కొనియాడారు.




# మాల్దీవుల బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా

పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ తాజాగా ప్రకటించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు– తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా –కై–ఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా బలోపేతం చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు.

వెలుతురు
రాష్ట్రీయం । జాతీయం
https://epaper.velthuru.com
బుధవారం 11 జూన్ 2025

# ఆషాఢ బోనాలకు దగ్గర పడుతున్న సమయం

- ముందస్తు ఏర్పాట్లలో అధికార గణం



**హైదరాబాద్,జూన్10( వెలుతురు):**
మరికొన్ని రోజుల్లో ఆషాఢ మాసం రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాఢ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 26న ఆషాఢం మాసం ప్రారంభం కానుంది. ఆరోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు– లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు– చేయాలనీ అధికారులకు సూచించారు. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు– చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎ÷–లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. గోల్కొండ తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు. అదే విధంగా బోనాల జాతరలో విధులను నిర్వహించే పోలీస్ సిబ్బంది.. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ



**తిరుమల,జూన్10( వెలుతురు):**
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో స్వామివారి ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. దీంతో వెంకన్న సర్వ దర్శనానికి టోకెన్ పొందిన భక్తులకు 18 గంటల సమయం పడుతుంది. సోమవారం 84,258 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 35,776 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ. 3.90 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.

# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

- ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు



**హైదరాబాద్,జూన్10( వెలుతురు):**
తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్‌ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# వ్యవసాయ విధానంలో లోపం

- సమగ్ర సాంకేతికతకు దూరం
- అనుబంధరంగాలకు దక్కని ప్రోత్సాహం



**న్యూఢిల్లీ,జూన్10( వెలుతురు):**
కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. ఇటీవలే మద్దతు ధరలను కేంద్రం సవరించింది. వరి మొదలుకుని పలు పంటలకు మద్దతు ధరలను పెంచింది. అయితే వ్యవసాయ ముఖచిత్రం మారినా...ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరా ఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పోరేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధాన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగుతుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు..క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడుతున్న పాలకులు ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానాకాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి.కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్యయసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు రావడం లేదు.

# కొమ్మినేనికి బిగ్ షాక్

- 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు



**గుంటూరు,జూన్10( వెలుతురు):**
అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌కు బిగ్ షాక్ తగిలింది. కొమ్మినేనికి రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం కొమ్మినేనిని పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు జరిగాయి. అనంతరం ఆయనకు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో కొమ్మినేని శ్రీనివాస్‌ను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావును ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఏపీ రాజధానిపై, రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సాక్షి ఛానల్‌లో జరిగిన డిబేట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు నిరసనలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని ప్రాంతం మహిళగా ఉన్న తెలుగుదేశం పార్టీ దళిత నాయకురాలు కొమ్మంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కృష్ణం రాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాస్ రావు, ఏ3గా సాక్షా యాజమాన్యాన్ని చేర్చారు. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో ఏ2 కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సాయంత్రానికి గుంటూరుకు తీసుకొచ్చారు. గత రాత్రి మొత్తం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరిపిన పోలీసులు మంగళవారం ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో కొమ్మినేనిని హాజరుపర్చారు. ఫిర్యాదుదారు శిరీష కూడా తన న్యాయవాదులతో వచ్చి జడ్జి ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రాంతాల మధ్య, వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేశారనే అంశంతో పాటు– ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కులపరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించదని వైసీపీ తరపు న్యాయవాదులు వాదించినట్లు– తెలుస్తోంది. అనంతరం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు జర్నలిస్టు కృష్ణంరాజు కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు.

# అమరావతి మహిళలపై కు వ్యాఖ్యలు

- సుమోటగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్
- మూడ్రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం

**న్యూఢిల్లీ,జూన్10( వెలుతురు):**
అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు కీలకపాత్ర పోషించారని మహిళా కమిషన్ పేర్కొంది. కృష్ణంరాజు వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. అలాగే అసభ్య వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతిని 'వేశ్యల రాజధాని'గా సంబోధించడం అనేది రాజధాని ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన మహిళా రైతులను తీవ్రంగా అవమానించడమేనని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. ఈ అసహ్యకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తీవ్రంగా జాతీయ మహిళా కమిషన్ ఖండిస్తోందని ఛైర్‌పర్సన్ విజయా రహట్కర్ అన్నారు. కాగా మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు మూడు రోజుల కిందటే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతని కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. వేరే రాష్ట్రానికి వెళ్లి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలోనే కృష్ణంరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు జగన్ మీడియా తీరుపై ఏపీ వ్యాప్తంగా మహిళల నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి.




# మహిళలపై సజ్జల అనుచిత వ్యాఖ్యలు

- చర్య తీసుకోవాలంటూ డిజిపికి రఘురామ లేఖ



**అమరావతి,జూన్10( వెలుతురు):**
రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన దూషణలు అమరావతిలోని వేలాది మంది మనోభావాలను దెబ్బతీశాయని.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవమానకర భాషను ఎవరూ వాడకుండా చర్యలు తీసుకోవాలని రఘురామ కోరారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై నిరసన తెలుపుతున్న మహిళలను ఉద్దేశించి సజ్జల నోరు పారేసుకున్నారు. వైకాపా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పిశాచాలు కూడా ఇలా చేయరేమో? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు. పూర్తిగా సమన్వయంతో కమ్ముకుని కొట్టాలని ప్రయత్నిస్తోంది. ఇవేవీ సహజమైనవి కావు, వ్యవస్థీకృతంగా చేస్తున్న నిరసన ప్రదర్శనలే అని సజ్జల వ్యాఖ్యానించారు.

# శ్రీకాకుళంలో ఘోర రోడ్డు ప్రమాదం

## వాహనం ఢీకొని ముగ్గురు మృతి

**శ్రీకాకుళం,జూన్10( వెలుతురు):**
జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎత్తురాళ్లపాడు వద్ద కోటబొమ్మాళి–శ్రీకాకుళం మార్గంలో జాతీయరహదారిపై దూసుకొచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఓడిశాకు చెందిన కొందరు సింహాచలం వెళ్తుండగా.. కాలకృత్యాల కోసం ఎత్తురాళ్లపాడు వద్ద హైవేపై కారు నుంచి దిగిన ముగ్గురిని వాహనం ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని వెంటనే చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com